


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు

**మిథున్‌రెడ్డికి సుప్రీం బిగ్‌షాక్**
- మద్యం కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత
9

గోవా గవర్నర్‌గా నియామకంతో..
**టీడీపీకి అశోక్ గజపతిరాజు రాజీనామా**
- భావోద్వేగంతో కన్నీరు పెట్టుకున్న వైనం
4



# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీ

- ఏపీలో పరిశోధనలు చేయండి.. పెట్టుబడులు పెట్టండి
- తక్కువ వ్యయంతో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయండి
- రెండు రోజుల్లో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్
- గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు
- ఇంధనరంగ సీఈఓలు, ఎండీలతో ముఖాముఖి
- సీఎం సమక్షంలో రూ.51 వేల కోట్ల ఒప్పందాలు

2



ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో టీడీపీ సమావేశానికి ముందు వర్షం పడటంతో గొడుగు పట్టుకుని వెళుతున్న సీఎం చంద్రబాబు

## సంపన్నుల సాయంతో..
# పేదరికాన్ని రూపుమాపుదాం

నేడు తిరుపతికి సీఎం చంద్రబాబు 4



- ఉన్నతస్థానంలో ఉన్నవారు సమాజానికి కొంత తిరిగివ్వాలి
- పీ-4 నా మనసుకు దగ్గరగా ఉన్న కార్యక్రమం
- మార్గదర్శులకు విందులో ముఖ్యమంత్రి చంద్రబాబు మనసులో మాట
- పీ-4పై ఆలోచనలు పంచుకుని... అభిప్రాయాలు తీసుకున్న సీఎం

4



# నిధుల సాధనే లక్ష్యం

- రాష్ట్రాభివృద్ధికి కంకణబద్ధులై ఉండాలి
- ప్రాజెక్టులపై కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు
- మన ఎంపీల పనితీరు బావుంది..
- ప్రజలతో మరింత మమేకమవ్వాలి..
- క్రిమినల్స్ రాజకీయాలపట్ల జాగ్రత్త
- టీడీపీ భేటీలో సీఎం చంద్రబాబు మార్గనిర్దేశం
- పార్లమెంట్‌కు హాజరు, చర్చల్లో పాల్గొనడంపై ప్రశంసలు

3

# ప్రభుత్వ బడుల్లో ప్రవేశాల పెంపే లక్ష్యం

- ప్రవేశాలు ముగిశాయి అనే బోర్డులు ఉండాలి
- మంచి విద్య అందిస్తారని తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించాలి
- మంత్రి నారా లోకేష్ స్పష్టీకరణ
- పెనమలూరు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు దుర్గా భవానిని 'షైనింగ్ టీచర్' పేరుతో ఘనంగా సత్కరించిన మంత్రి
- అద్భుత పనితీరుతో ఆదర్శంగా నిలిచారని ప్రశంసించిన మంత్రి

5



## మహిళలను కించపరిస్తే పుట్టగతులుండవ్

- రాష్ట్ర తెలుగు మహిళ విస్తృతస్థాయి సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా
- జగన్ అరాచకాలు ప్రజలు గమనిస్తున్నారు: హోంమంత్రి అనిత
- అవినీతిపై ప్రశ్నిస్తే ప్రసన్న మురికి వ్యాఖ్యలు: ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

5

## ఏపీలో మహీంద్రా యూనిట్ ఏర్పాటు చేయండి

- అపార అవకాశాలు వినియోగించుకోండి
- మంత్రి నారా లోకేష్ ఆహ్వానం
- ఆనంద్ మహీంద్రా తెలుగు ట్వీట్‌కు మంత్రి స్పందన

3

## మైండ్ మ్యాపింగ్.. అద్భుతం

- ఎంపీపీ పాఠశాల విద్యార్థిని చిన్నారి ఆరాధ్యకు మంత్రి లోకేష్ ప్రశంసలు
- తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడికి అభినందనలు తెలిపిన మంత్రి

3

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీ

- ఏపీలో పరిశోధనలు చేయండి.. పెట్టుబడులు పెట్టండి
- తక్కువ వ్యయంతో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయండి
- రెండు రోజుల్లో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్
- గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు నాయుడు
- ఇంధనరంగ సీఈఓలు, ఎండీలతో ముఖాముఖి
- సీఎం సమక్షంలో రూ.51 వేల కోట్ల ఒప్పందాలు



అమరావతి (చైతన్య రథం): హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. గ్రీన్ హైడ్రోజన్‌పై పరిశోధనలు చేయాలని, ఆ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అందుకు తగిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని సీఎం స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నిర్వహించిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరై ప్రసంగించారు. గ్రీన్ హైడ్రోజన్‌ను తక్కువ వ్యయంతోనే ఉత్పత్తి చేసేలా కొత్త సాంకేతికను అభివృద్ధి చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈమేరకు యూనివర్సిటీలు, పరిశోధకులు ముందుకురావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ అంశంపై సీఎం మాట్లాడుతూ.. “గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగింది. పర్యావరణహితాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాలి. 2070నాటికి కర్బనరహిత ఇంధనాలు వాడాలన్నది మన జాతీయ లక్ష్యం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజ్‌పై దృష్టి సారించాలి. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్ పరిశోధన, ఉత్పత్తికి అత్యధిక ప్రాధాన్యమిస్తోంది. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకునేందుకు ఏపీఎప్పుడూ ముందుంటుంది. ఇంధన ఖర్చు తగ్గాలి.. ప్రజలకు ప్రయోజనం చేకూరాలన్నదే ముఖ్యం. గ్రీన్ హైడ్రోజన్‌తో అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఇవ్వడం సాధ్యం. 2030నాటికి 500 గిగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంగా ప్రధాని నిర్ణయించారు. గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంలో ఏపీ ప్రముఖ భాగస్వామిగా ఉంటుంది” అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.





## గ్రీన్ హైడ్రోజన్.. గేమ్ ఛేంజర్

ఇంధన రంగంలో ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేలా పరిశోధనలు చేసి పరిష్కారం అన్వేషించాలని పరిశోధకులకు సీఎం పిలుపునిచ్చారు. సంప్రదాయ ఇంధన వనరుల కారణంగా తీవ్రమైన కాలుష్యం బారిన పడుతున్నామని నెట్ జీరో కార్బన్ లక్ష్యాల సాధనకు గ్రీన్ హైడ్రోజన్‌లాంటి ఇంధనమే సరైన పరిష్కారమని సీఎం అన్నారు. ఇక సమీప భవిష్యత్ అంతా గ్రీన్ హైడ్రోజన్‌దేనని.. ఇంధన రంగంలో అది గేమ్ ఛేంజర్‌గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే తక్కువ ఖర్చుతో సామాన్యులు కూడా వ్యయం భరించేలా ఉండే దీనిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఏపీలోనూ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. విశాఖలో ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ హైడ్రోజన్ తయారు చేసేందుకు ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోందన్నారు. అలాగే కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కూడా త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. 3 గిగావాట్ల సామర్థ్యంతో ఎలక్ట్రోలైజర్ల ద్వారా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తితోపాటు ఏపీలో సౌర, పవన, పంప్డ్ విద్యుదుత్పత్తికి అపారమైన వనరులున్నాయని స్పష్టం చేశారు. అమరావతిలో కృత్రిమ మేథ కేంద్రంగా క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామని.. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగానూ తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. రెండు రోజుల సదస్సు అనంతరం అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్‌ను ప్రకటిస్తామని.. ఏడాది తర్వాత డిక్లరేషన్ అమలుపై సమీక్షిస్తామని సీఎం వెల్లడించారు.

### గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి

## సీఎం సమక్షంలో రూ.51 వేల కోట్లకు ఒప్పందాలు

ఏపీలో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేసేందుకు రెండు సంస్థలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సదస్సు వేదికగా ట్రాన్స్‌ఫర్మేటివ్ అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం-ఆయా సంస్థల ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. యూకేకు చెందిన యమ్నా సంస్థ రూ.16 వేల కోట్ల పెట్టుబడితో నెల్లూరు జిల్లా కృష్ణపట్నం వద్ద ఏడాదికి 1 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ఎంఓయూ కుదుర్చుకుంది. అలాగే కేఎస్ఎహెచ్ ఇన్ఫ్రా సంస్థ మచిలీపట్నంలో 150 కిలోటన్నుల సామర్థ్యంతో గ్రీన్ హైడ్రోజన్, 600 కిలోటన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్లను ఏర్పాటు చేయనుంది. దీనికోసం రూ.35 వేల కోట్ల రూపాయల్ని పెట్టుబడి పెట్టనుంది. అంతకుముందు సదస్సులో భాగంగా ఇంధన రంగానికి చెందిన వివిధ సంస్థల సీఈఓలు, ఎండీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి భేటీ అయ్యారు. సదస్సుకు నీతి ఆయోగ్ సభ్యుడు వికె సారస్వత్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.











# నిధుల సాధనే లక్ష్యం



- రాష్ట్రాభివృద్ధికి కంకణబద్ధులై ఉండాలి
- ప్రాజెక్టులపై కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు
- మన ఎంపీల పనితీరు బావుంది..
- ప్రజలతో మరింత మమేకమవ్వాలి..
- క్రిమినల్స్ రాజకీయాలపట్ల జాగ్రత్త
- టీడీపీపీ భేటీలో సీఎం చంద్రబాబు మార్గనిర్దేశం
- పార్లమెంట్‌కు హాజరు, చర్చల్లో పాల్గొనడంపై ప్రశంసలు

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రాభివృద్ధికి అవసరమైన నిధులు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంపీలకు సూచించారు. ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. సమావేశానికి మంత్రి నారా లోకేష్, ఎంపీలు హాజరయ్యారు. సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ... 'పార్లమెంట్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి. రైతులకు మద్దతు ధర, నదీ జలాలు, పారిశ్రామికీకరణ వంటి అంశాలను పార్లమెంట్‌లో లేవనెత్తాలి. ఆయా అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను వివరించడంతో పాటు కేంద్రం నుంచి ఆశిస్తున్న సాయాన్ని పార్లమెంట్ ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## మన ఎంపీల పనితీరు బాగుంది

'పార్లమెంట్‌లో మన ఎంపీల పనితీరు బాగుంది. క్రమం తప్పకుండా సమావేశాలకు హాజరవుతున్నారు. చర్చించే అంశాలపై రాష్ట్ర వాదనను సమర్థవంతంగా వినిపిస్తున్నారు. పార్లమెంట్ సభ్యుల హాజరులో దేశవ్యాప్తంగా సగటున 85శాతం ఉండగా టీడీపీ సభ్యులది 86.2 శాతం హాజరుతో అగ్రస్థానంలో ఉన్నారు. చర్చల్లో పాల్గొనడం, ప్రశ్నలు అడగటంలోనూ తెలుగుదేశం ఎంపీలు తొలిస్థానంలో ఉన్నారు. పార్లమెంట్‌లో రాష్ట్రానికి సంబంధించిన అంశాలను ప్రస్తావించడంతోపాటు ప్రధాని మోదీ చేస్తున్న మంచి పనులను కూడా సభలో ప్రస్తావించాలి. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో టెర్రరిస్టులకు గట్టి సమాధానమిచ్చారు. ఆపరేషన్ సిందూర్, ఎమర్జెన్సీకి 50 ఏళ్లువంటి అంశాలపై జరిగే చర్చల్లో పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరును సమర్థించాలి' అని సీఎం చంద్రబాబు ఎంపీలకు సూచించారు.

## రాష్ట్ర సమస్యలపై నిరంతరం సంప్రదింపుల జరపాలి

'ఎంపీలకు కొన్ని శాఖల వారీగా బాధ్యతలు అప్పజెప్పాం. మీకు కేటాయించిన విభాగాలకు సంబంధించిన సమస్యలు, పెండింగ్ అంశాలపై కేంద్రమంత్రులతో నిరంతరం మాట్లాడాలి. రాష్ట్ర యంత్రాంగంతోనూ సమన్వయం చేసుకోవాలి. నిరంతరం సంప్రదింపులు జరపడం వల్లే నరేగాకు సంబంధించి రూ.180 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ బిల్లులను తిరిగి ప్రక్రియలో పెట్టగలిగాం. ఇదేవిధంగా జల్ జీవన్ మిషన్, ఆరోగ్య మిషన్‌వంటి పథకాలపైనా దృష్టిపెట్టి అదనపు నిధుల సాధనకు కృషి చేయాలి. అలాగే ప్రతి అంశంపై ఎంపీలు పూర్తి అవగాహన కలిగి ఉండాలి, సమాచారాన్ని సిద్ధంగా ఉంచుకోవాలి. జరిగే రాజకీయ పరిణామాలపై ఎప్పటికప్పుడు దృష్టిపెట్టాలి. నేను కచ్చితమైన సమాచారంతో ఉండబట్టే ఢిల్లీలో జరిగిన తెలుగురాష్ట్రాల సీఎంల సమావేశంలో రాష్ట్రానికి మేలు కలిగేలా వాదనలు వినిపించగలిగాను' అని మార్గనిర్దేశనం చేశారు.

## ప్రజలతో మరింత మమేకమవ్వండి

'రాష్ట్రం సంక్షోభంలో ఉన్న సమయంలో ప్రజలు మనకు ఓట్లు వేసి అధికారమిచ్చారు. పెద్ద సంఖ్యలో ఎంపీలను ఇచ్చారు. దీన్ని మనం రాష్ట్రాభివృద్ధికి వినియోగించుకోవాలి. ఎంపీలు ప్రజలతో మమేకమై పనిచేయాలి. అనవసర విషయాల్లో ఎంపీలు ఎక్కడా జోక్యం చేసుకోవద్దు. వన్ టైం ఎంపీలుగా ఉండేలా ప్రవర్తించవద్దు. ప్రజలు పెట్టుకున్న ఆకాంక్షల మేరకు మీరు పని చేయాలి.

2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మన రాష్ట్రానికి ప్రధాని మోదీ మూడుసార్లు రాష్ట్రానికి వచ్చారు. యోగాంధ్రవంటి ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొన్నారు. వీటిని మనం విజయవంతం చేశాం. జాతీయస్థాయిలో రాష్ట్ర ఇమేజ్ పెరిగింది. దీన్ని మనకు అనుకూలంగా మలుచుకోవాలి. మామిడి రైతులకు కేంద్రంనుంచి అందాల్సిన సాయం వచ్చేలా చూడాలి. పల్ప్ పరిశ్రమలకు జీఎస్టీ తగ్గించే అంశంపైనా సంప్రదింపులు జరపాలి. ఇటీవల ఏపీలో జరిగిన పరిణామాలను వివరించాలి. రాష్ట్రంలో జరుగుతున్న ప్రగతిని పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లాలి. సమయానుకూలంగా వ్యవహరించి సభలో క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ, జనాభా నిర్వహణ, పీ-4 వంటి అంశాలను వివరించేందుకు ప్రాధాన్యతనివ్వాలి. ఇదే సమయంలో నేరపూరిత రాజకీయ అంశాల ప్రస్తావన వచ్చినప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను వివరించాలి' అని అన్నారు.

## క్రిమినల్స్‌తో రాజకీయం చేయాల్సివస్తోంది

ఎంపీలతో సమావేశం సందర్భంగా సీఎం చంద్రబాబు ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలను ప్రస్తావించారు. క్రిమినల్స్ రాజకీయాల్లోకి వస్తే ఎలా ఉంటుందనేది జగన్ ప్రవర్తనతో అర్థమవుతోందని చెప్పారు. 'జగన్ కారుకింద పడి తన భర్త చనిపోయాడని సింగయ్య భార్య ఫిర్యాదు చేస్తే... ఆ కేసులో నిందితుడిగా ఉన్న జగన్ సింగయ్య కుటుంబాన్ని పరామర్శ పేరుతో తన ఇంటికి పిలిపించుకుని 'లోకేష్ తనకు కోటి రూపాయలు ఇస్తానని ఆశచూపారు... అందుకే కేసు పెట్టాను' అని బెదిరించి మరీ ఆమెతో చెప్పించారు. వివేకా హత్య సమయంలోనూ ఇదే తరహా డ్రామా ఆడారు. వివేకా చనిపోయారని నేను బాధపడితే నాపైనే ఆరోపణలు చేశారు. నారాసుర రక్తచరిత్ర అంటూ కథనాలు రాశారు. సీఎంగా ఉన్న నాపైనే హత్యారోపణలు చేసే దైర్యం చేశారంటే ఎంత బరితెగించినవాళ్లో అర్థం చేసుకోవాలి. మన దురదృష్టంకొద్దీ అలాంటి వాళ్లతో రాజకీయం చేయాల్సి వస్తోంది. ఇలాంటి విషయాలను దృష్టిలో పెట్టుకుని ఎంపీలుగా మీరూ అప్రమత్తంగా ఉండి ప్రజలను చైతన్యం చేయాలి' అని సీఎం ఎంపీల సమావేశంలో అన్నారు. ఢిల్లీలో తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశ అంశాలను ఎంపీలకు ముఖ్యమంత్రి వివరించారు.

# ఏపీలో మహీంద్రా యూనిట్ ఏర్పాటు చేయండి

- అపార అవకాశాలు వినియోగించుకోండి
- మంత్రి నారా లోకేష్ ఆహ్వానం
- ఆనంద్ మహీంద్రా తెలుగు ట్వీట్‌కు స్పందించిన మంత్రి

అమరావతి (చైతన్యరథం): మహీంద్రా కంపెనీ తెలుగుతో విడుదల చేసిన ప్రకటనపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. ఈ ప్రకటనపై సంస్థ అధినేత ఆనంద్ మహీంద్రా తెలుగులో చేసిన ట్వీట్‌పై మంత్రి లోకేష్ కూడా ట్వీట్ ద్వారా స్పందించారు. ఆనంద్ మహీంద్రాను ప్రశంసిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అదే సమయంలో రాష్ట్రంలో మహీంద్రా వాహనాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలంటూ విజ్ఞప్తి చేశారు. మహీంద్రా వాహనాల తయారీ యూనిట్ ఏర్పాటుకి ఏపీలో అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు.

తెలుగు యాడ్ నచ్చింది సార్. మీ వాహనాలకు ఏపీ పెద్ద మార్కెట్. మీ ప్రకటన కూడా అందరికీ కచ్చితంగా నచ్చుతుందని నేను నమ్మకంతో ఉన్నా. ఇదే సమయంలో మా రాష్ట్రానికి మీకు ఆహ్వానం పలుకుతున్నా. మా రాష్ట్రంలోని అధునాతన ఆటోమోటివ్ ఎకో సిస్టం, పెద్ద మార్కెట్‌ను సద్వినియోగం చేసుకునేలా ఆలోచించండి. సన్‌రైజ్ స్టేట్ ఆంధ్రప్రదేశ్‌లో మహీంద్రా తయారీ యూనిట్ ఏర్పాటు అంశాన్ని పరిశీలించండి. మీ ప్రతినిధి బృందాన్ని పంపిస్తే రాష్ట్రంలో సమృద్ధిగా ఉన్న అవకాశాలను వివరిస్తానని మంత్రి లోకేష్ ఆహ్వానం పలికారు.



# మైండ్ మ్యాపింగ్.. అద్భుతం

- ఎంపీపీ పాఠశాల విద్యార్థిని చిన్నారి ఆరాధ్యకు మంత్రి లోకేష్ ప్రశంసలు
- తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడికి అభినందనలు తెలిపిన మంత్రి

అమరావతి (చైతన్యరథం): ఎంపీపీ పాఠశాల చిన్నారి ప్రతిభకు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ముగ్ధులయ్యారు. ఆ బాలిక ప్రదర్శించిన మైండ్ మ్యాపింగ్ అద్భుతమని ప్రశంసిస్తూ.. చిన్నారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడికి అభినందనలు తెలిపారు. అనకాపల్లిజిల్లా, బాపాడుపాలెం ఎంపీపీ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న చిట్టి ఆరాధ్య, తన సృజనాత్మకతతో ప్రదర్శించిన మైండ్ మ్యాపింగ్ మైండ్ బ్లోయింగ్ అని మంత్రి లోకేష్ మెచ్చుకున్నారు. చిన్నారి ఆరాధ్యకు ఆశీస్సులు. చిన్నారిని



చిచ్చరపిడుగులా తీర్చిదిద్దిన బాపాడు పాలెం ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయుడు గంగాధర్‌రావుకి అభినందనలు. పిల్లల ఆసక్తి, తల్లిదండ్రుల ప్రోత్సాహానికి ఉపాధ్యాయుల కృషితోడైతే ప్రభుత్వపాఠశాలల్లో ఇటువంటి ఇంకెన్నో అద్భుతాలు సాధించవచ్చునని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.




## సంపన్నుల సాయంతో..

# పేదరికాన్ని రూపుమాపుదాం

- ఉన్నతస్థానంలో ఉన్నవారు సమాజానికి కొంత తిరిగివ్వాలి
- పీ-4 నా మనసుకు దగ్గరగా ఉన్న కార్యక్రమం
- మార్గదర్శులకు విందులో ముఖ్యమంత్రి చంద్రబాబు మనసులో మాట
- పీ-4పై ఆలోచనలు పంచుకుని... అభిప్రాయాలు తీసుకున్న సీఎం

అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రిగా ఇప్పటివరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టినా... జీరో పావర్టీ పీ-4 కార్యక్రమం తన మనసుకు దగ్గరగా ఉన్న కార్యక్రమమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా పేదలకు సాయం చేసేందుకు ముందుకు వచ్చిన మార్గదర్శులకు శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో సీఎం విందు ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో చంద్రబాబు మనసు విప్పి మాట్లాడారు. పీ-4 కార్యక్రమంపై తన ఆలోచనలను.. తాను పెట్టుకున్న లక్ష్యాలను పంచుకున్నారు. పీ-4పై మార్గదర్శుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. 'సంపన్నులు చేస్తే.. పేదరికం తగ్గుతుంది. ఈ ఏడాది ఆగస్ట్ 15కల్లా 15 లక్షలమంది బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా చూడాలనేది తన సంకల్పం. ఇందుకు సంపన్నులు, కార్పొరేట్ సంస్థలు, పారిశ్రామిక వేత్తలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి రావాలి. అంబేద్కర్ నుంచి అబ్దుల్ కలాం వరకు ఎంతోమందిని ఉన్నత స్థానానికి ఎదిగేలా చేసేందుకు వారి జీవితంలో ఎవరో ఒకరు సాయం చేశారు. సమాజంలో విజయం సాధించిన అందరూ సామాజిక బాధ్యతగా సమాజం కోసం తిరిగి ఖర్చు పెట్టాలి. గేట్స్ ఫౌండేషన్ ఈ విషయంలో స్ఫూర్తిగా నిలుస్తుంది. 2029నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చూసేందుకు కృషి చేస్తున్నాను. రాష్ట్రంలో ఇప్పటివరకు 5 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించాం. వీరికి సాయం చేసేందుకు 47 వేలమంది మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారు' అని ముఖ్యమంత్రి వివరించారు.

### నాడు జన్మభూమి... నేడు పీ-4

'47 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను. నేను ముఖ్యమంత్రి అయిన తర్వాత రెండో విడత సంస్కరణలు తీసుకురావడం జరిగింది. ఐటీకి పెద్దపీట వేశాను. విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాను. ఇవన్నీ మంచి ఫలితాలను ఇచ్చాయి. తెలుగు ప్రజలు అన్నింటా అభివృద్ధి చెందారు. సంపద సృష్టించ గలిగాం. దీంతో సంక్షేమ- అభివృద్ధి కార్యక్రమాలు చేయగలిగాం. అలాగే, జన్మభూమివంటి కార్యక్రమం ద్వారా అందరినీ అభివృద్ధిలో భాగస్వాముల్ని చేశాం. రాష్ట్రంలో అట్టడుగున ఉన్న 20 శాతం పేదలను ఆర్థికంగా, సామాజికంగా పైకి తీసుకురావాలన్నదే నా సంకల్పం. పేదల భవిష్యత్ బంగారుమయం చేసేందుకు పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం' అని సీఎం అన్నారు. సీఎం చంద్రబాబు చేపట్టిన కార్యక్రమాన్ని పలువురు మార్గదర్శులు ప్రశంసించారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు.. ఆశయాలకు తాము అండగా ఉంటామన్నారు.

పేదల కోసం ఇంతగా ఆలోచన చేసిన నాయకుడిని గతంలో తామెప్పుడూ చూడలేదని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, స్వర్ణాంధ్ర-పీ-4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ కుటుంబరావు, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శ్రీని రాజు, రవి సన్నారెడ్డి-శ్రీ సిటి, అనిల్ చలమలశెట్టి- గ్రీన్కో, డాంగ్ లీ- కియా మోటార్స్, పీవీ కృష్ణారెడ్డి- మెగా ఇంజనీరింగ్, ఏఏవీ రంగరాజు-ఎన్‌సిసి, వీవీఎన్ రావు- జీఎమ్మార్, సజ్జన్ కుమార్ గోయెంకా- జయరాజ్ ఇస్పాత్ లిమిటెడ్, దొరైస్వామి-బ్రాండిక్స్, సతీష్ రెడ్డి- రెడ్డి ల్యాబ్స్, సుచిత్రా ఎల్లా- భారత్ బయోటెక్, జయకృష్ణ- అమర్ రాజా, శ్రీనివాసరావు- బీఎస్సార్, పూజా యాదవ్- హీరో మోటార్స్ కార్పొరేషన్, విక్రమ్ నారాయణరావు- లాయడ్ హెల్త్ కేర్, ఇంద్రకుమార్- అవంతి ఫీడ్స్, శివప్రసాద్- హెచ్సీఎల్, గురు- సెల్‌కాన్ మొబైల్స్, మాధవ్- రిలయన్స్, పీవీ వెంకటరమణ రాజు- రామ్ కో, ఎం. శ్రీనివాసరావు- జెమిని ఎడిబుల్స్ సంస్థలనుంచి విందు సమావేశానికి హాజరయ్యారు.

## గోవా గవర్నర్‌గా నియామకంతో..

# టీడీపీకి అశోక్ గజపతిరాజు రాజీనామా

### - భావోద్వేగంతో కన్నీరు పెట్టుకున్న వైనం

సింహాచలం (చైతన్యరథం): గోవా గవర్నర్‌గా నియమితులైన పూసపాటి అశోక్ గజపతి రాజు టీడీపీ శాశ్వత సభ్యత్వానికి, పార్టీ పొలిట్‌బ్యూరో పదవికి రాజీనామా చేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి, పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకి ఈ మేరకు లేఖ పంపించారు. శుక్రవారం కుటుంబ సమేతంగా సింహాచలం అప్పన్నస్వామిని దర్శించుకున్న అనంతరం ఆలయ ప్రాంగణంలో రాజీనామా పత్రాలపై అశోక్ గజపతిరాజు సంతకాలు చేశారు. తన రాజీనామాను ఆమోదించాలని టీడీపీ అధినేత చంద్రబాబును కోరారు. టీడీపీ సభ్యుడిగా,



నాయకుడిగా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

రాజీనామా పత్రాలపై సంతకాలు చేసిన సందర్భంగా అశోక్ గజపతిరాజు మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. 1978లో తొలిసారి శాసనసభ్యుడిగా ఎన్నికైనప్పుడు అప్పన్నస్వామిని దర్శించుకున్న అనంతరం అసెంబ్లీకి వెళ్లినట్లు ఆయన గుర్తు చేసుకున్నారు. గవర్నర్‌గా నియమితులైన నేపథ్యంలో స్వామి దర్శనం అనంతరం బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిపారు. తాను సుదీర్ఘకాలం కొనసాగిన పార్టీకి రాజీనామా చేయడం బాధాకరంగా ఉందని భావోద్వేగానికి గురై కన్నీరు పెట్టుకున్నారు.

అధినేత చంద్రబాబు అన్ని విధాలుగా తనకు న్యాయం చేశారన్నారు. పసుపు శుభసూచకమని, పసుపుని నమ్ముకున్న వారు ఎవరైనా బాగుంటారని తెలిపారు. పసుపు రంగు పవిత్రతకు ప్రతిరూపమని ఆ పవిత్రతను కాపాడేలా పనిచేస్తానని చెప్పారు. పార్టీ, నేతలతో ఉన్న మధుర క్షణాలని ఆయన గుర్తు తెచ్చుకున్నారు. రాజీనామా విషయమై ఇప్పటికే పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతో ఫోన్‌లో మాట్లాడి ఆమోదం తీసుకున్నట్లు అశోక్ గజపతిరాజు తెలిపారు.

## నేడు తిరుపతికి సీఎం చంద్రబాబు

అమరావతి(చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేడు తిరుపతిలో పర్యటించనున్నారు. శనివారం తిరుపతిలో నిర్వహిస్తోన్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి హాజరవుతారు. రేణిగుంటలో ఘనవ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించనున్నారు తిరుపతిలోని కపిలతీర్థంలో కపిలేశ్వర స్వామిని దర్శించుకోనున్న చంద్రబాబు.. కపిలతీర్థంలో నిర్వహించే స్వచ్ఛాంధ్ర ప్రతినిధులతో భేటీ అవుతారు. అనంతరం పోలీస్ పరేడ్ మైదానంలో ప్రజావేదిక నిర్వహించనున్న సీఎం చంద్రబాబు, అలిపిరిలో కంచికామకోటి మహామండపాన్ని సందర్శిస్తారు. ఒకరోజు పర్యటన ముగించుకుని శనివారం సాయంత్రం సీఎం చంద్రబాబు అమరావతికి చేరుకుంటారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచడమే లక్ష్యం

- ప్రవేశాలు ముగిశాయి అనే బోర్డులు ఉండాలి
- మంచి విద్య అందిస్తారని తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించాలి
- మంత్రి నారా లోకేష్ స్పష్టీకరణ
- పెనమలూరు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు దుర్గా భవానిని 'షైనింగ్ టీచర్' పేరుతో ఘనంగా సత్కరించిన మంత్రి
- అద్భుత పనితీరుతో ఆదర్శంగా నిలిచారని ప్రశంసించిన మంత్రి



ఉండవల్లి (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతకు ప్రాధాన్యతం ఇచ్చి తద్వారా ప్రవేశాలు పెంచడమే తమ లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. తన నిబద్ధతతో కృష్ణా జిల్లా పెనమలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అద్భుత ఫలితాలు సాధించిన ప్రధానోపాధ్యాయురాలు యలమంచిలి దుర్గా భవానిని 'షైనింగ్ టీచర్' పేరుతో ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ శాలువా, జ్ఞాపికతో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెంచటమే తమ లక్ష్యం అన్నారు. వచ్చే నాలుగేళ్లలో ప్రైవేటు స్కూల్స్ అడ్మిషన్లు తగ్గాలి. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరగాలి. ప్రభుత్వ పాఠశాలల ముందు అడ్మిషన్స్ క్లోజ్డ్ అని బోర్డులు ఉండాలనేదే మా లక్ష్యం. అప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్య అందిస్తారని తల్లిదండ్రులు నమ్ముతారు. అప్పుడే మనం నిజంగా సాధించినవారమవుతాం. ఇందుకోసం చిత్తశుద్ధితో పనిచేస్తామన్నారు.

### విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దుర్గా భవాని కృషి

కృష్ణా జిల్లా పెనమలూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలిగా గత ఐదేళ్ల పనిచేసిన యలమంచిలి దుర్గాభవాని వృత్తి పట్ల నిబద్ధత చూపి విద్యార్థులను సమున్నతంగా తీర్చిదిద్దారు. 2025 ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో 54 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. ఏడుగురు విద్యార్థులు ప్రతిష్ఠాత్మక ఐఐఐటీల్లో ప్రవేశాలు పొందారు. వరుసగా మూడేళ్ల పాటు పదుల సంఖ్యలో విద్యార్థులు ఎన్ఎమ్ఎమ్ స్కాలర్ షిప్ సాధించారు.

రాష్ట్రంలో మొదటిసారిగా ప్రభుత్వ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే ఈవెంట్ నిర్వహించారు. పీఎంశ్రీ యోజన పథకం కింద ఈ పాఠశాల ఎంపికైంది. కమ్యూనిటీ మొబిలైజేషన్ ద్వారా వాల్ ఆర్ట్స్, డ్యాన్స్, మ్యూజిక్ క్లాస్‌లు, కంప్యూటర్ శిక్షణ అందించారు. ఆమె ఆధ్వర్యంలో పాఠశాల వినూత్న ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచింది. ఇక్కడ అటల్ టింకరింగ్ ల్యాబ్ ద్వారా విద్యార్థులు తాము నిత్యజీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలకు వారే వినూత్న పరిష్కారాలు కనుగొంటారు. తడిచిన ధాన్యం ఆరబోసే యంత్రంతో పాటు ఐరెన్ బాక్స్ హీట్ కంట్రోల్ ఇన్క్షెన్, పాఠశాలలో చెత్తను శుభ్రం చేసేందుకు పాతవస్తువుల నుంచి బ్లోయర్ తయారీ, ఆల్కహాల్ సెన్సింగ్ హెల్మెట్ వంటి నవీన ఆవిష్కరణలను విద్యార్థులు రూపొందించారు.

### సూచనలు స్వీకరించిన మంత్రి లోకేష్

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానోపాధ్యాయురాలు దుర్గా భవాని నుంచి ఈ సందర్భంగా విద్య, ఐటీ శాఖల మంత్రి సలహాలు, సూచనలు స్వీకరించారు. అద్భుతమైన పనితీరుతో ఉపాధ్యాయులందరికీ ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలు తెలుసుకునేందుకే ఉపాధ్యాయులను నేరుగా కలవాలని నిర్ణయం తీసుకున్నానన్నారు. మొదటి ఏడాదిలో సంస్కరణలు చేపట్టామని, అవి అమలయ్యే తీరు క్షేత్రస్థాయిలో పనిచేసే ఉపాధ్యాయులకే తెలుస్తుందన్నారు. ప్రతి విద్యార్థి ముఖ్యమేనని, వచ్చే నాలుగేళ్లు విద్యార్థుల అభ్యసన ఫలితాలపై దృష్టిసారిస్తామన్నారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ (లీప్) ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని, ఇందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం కావాలని తెలిపారు.



# మహిళలను కించపరిస్తే పుట్టగతులుండవ్



- రాష్ట్ర తెలుగు మహిళ విస్తృతస్థాయి సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా
- జగన్ అరాచకాలు ప్రజలు గమనిస్తున్నారు: హోంమంత్రి అనిత
- అవినీతిపై ప్రశ్నిస్తే ప్రసన్న మురికి వ్యాఖ్యలు: ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

అమరావతి(చైతన్యరథం): ప్రజా జీవితంలో మహిళలను కించపరిచేలా అహంకారంతో వ్యవహరించేవారికి పుట్టగతులుండవని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం తెలుగు మహిళ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పల్లా శ్రీనివాస్,రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత,కొవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డిప్రశాంతి రెడ్డి హాజరయ్యారు.ఈసందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు మనం అధికారంలో ఉన్నాం.. అయితే ప్రజా జీవితంలో ఉన్నప్పుడు పోరాటం చేయాల్సిందేనన్నారు.మహిళలను కించపరిచే విధంగా ప్రవర్తించినవారు పుట్టగతులు లేకుండా పోతారనేది చరిత్ర చెబుతున్న మాట. మహిళలను అవమానించడం అనేది మన సంస్కృతికి విరుద్ధం. ప్రజాస్వామ్యంలో వ్యక్తుల స్వేచ్ఛకు, గౌరవానికి పెద్ద పీట వేయాలి. మహిళలను కించపరిచే నేతలు రాజకీయంగా ఎంతటి శక్తివంతులు అయినా, ప్రజల తీర్పు ముందు చేతులెత్తక తప్పదు. చరిత్ర కూడా వారికి గుణపాఠం చెప్పకమానదు. నాయకత్వం అనేది ఎవరు ఎన్నిసార్లు పోటీ చేసి గెలిచారన్నదానిపై ఆధారపడి ఉండదు. నిజమైననాయకత్వం అంటే ప్రజల పట్ల వినయం, గౌరవం,సామాజిక బాధ్యతతో కూడిన ప్రవర్తన. చదువు, సంస్కారం, ప్రవర్తన..ఇవే నాయకత్వాన్ని నిర్వచించాలి. మహిళల గౌరవాన్ని కాపాడడంలో ముందుండటమే నిజమైనప్రజాప్రతినిధి ధర్మమని ఉద్ఘాటించారు.

### జగన్‌రెడ్డిది క్రూర మనస్తత్వం: హోంమంత్రి అనిత

హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సూపర్ సిక్స్ హామీలను ఒక్కొటొక్కొటిగా అమలు చేసుకుంటూ ముందుకు సాగుతున్న క్రమంలోవాటికి అడ్డుతగిలే విధంగా వైసీపీ కుట్రలు పన్నుతోందని ధ్వజమెత్తారు. కుట్రలు చేయడం వైసీపీకి వెన్నతో పెట్టిన విద్య.. వైసీపీ కుట్రలను తిప్పికొట్టేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేవిధంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వం రద్దు చేసిన అన్న క్యాంటీన్లు మళ్లీ ప్రారంభించాం. అదేవిధంగా తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు లబ్ధి చేకూర్చి వారి తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. దీపం-2 పథకాన్ని అమలు చేశాం. అగస్ట్ 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోకి రానున్నది. పింఛన్‌ను రూ.3000 నుంచి రూ.4000కు పెంచి అధికారంలోకి వచ్చిన నాటి నుంచే అమలు చేస్తువస్తున్నాం.ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దుచేశాం. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయికి అడ్డాగామార్చితే... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గంజాయి మీద ఉక్కు పాదం మోపేందుకు "ఈగల్" టీంను ఏర్పాటుచేసుకున్నాం. ఇవన్నీ ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కూటమిలో భాగంగా మనం జనసేన, బీజేపీతో కలిసి పని చేయాలి.. ఎందుకంటే గతంలో ఒక రాక్షసుడితో యుద్ధం చేయాల్సి వచ్చినప్పుడు దేవతలందరూ కలిసి ఒక అవతారంగా మారి రాక్షసుడిని అంతమొందించారు. అదేవిధంగా ఐదేళ్లపాటు మూడు పార్టీలు కలిసి ఒక రాక్షసుడితో యుద్ధం చేశాయి. అధికారంలోకి వచ్చాం... దానిని అలా నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా రాష్ట్రంలో మహిళా నాయకత్వాన్ని పెంచుకోవాల్సిన అవసరం కూడా ఉంది. ఇప్పుడున్న నామినేటెడ్ పదవుల్లో కూడా పార్టీ కోసం కష్టపడి పని చేసినవారికి సముచిత స్థానం కల్పించాలని రాష్ట్ర అధ్య క్షుడు పల్లా శ్రీనివాస్‌కి విన్నవించుకుంటున్నా. జగన్‌రెడ్డి క్రూరమైన మానసత్వంకలిగిన వ్యక్తి. ఐదేళ్ల పాలనలో ఒక రకమైన క్రూరత్వం చూపించాడు.. ఓడి పోయిన తరువాత మరో విధమైన క్రూరత్వం చూపిస్తున్నాడు. పూర్తిగా మహిళలనే టార్గెట్‌గా పెట్టుకుని దాడులు చేయించడం..మురికివ్యాఖ్యలు చేయించడం.. లాంటివి చేస్తున్నాడు.. అందులో భాగంగానే కొవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మీద ప్రజలు మాట్లాడుకునేందుకు సిగ్గుపడేలా.. అతని పార్టీ నాయకులతో మాట్లాడిస్తున్నాడు. జగన్‌రెడ్డి పాల్పడుతున్న అన్ని అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారు. జగన్‌రెడ్డి ఎన్ని మాయలు, కుట్రలు, కుతంత్రాలు చేసిన మళ్లీ అధికారంలోకి రావటం అనేది అయనకు కలగానే మిగిలిపోతుందని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.

### మురికి వ్యాఖ్యలకు జగన్ సమర్థింపు దారుణం: ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ఒక నాయకుడు గెలిచినా.. ఓడినా.. ఏ పార్టీలో ఉన్నా... తనను నమ్ముకున్న ప్రజలకు ఏమికావాలో తెలుసుకుని న్యాయం చేసే విధంగా ఉండాలన్నారు. అది ఒక నాయకుడి లక్షణం. గత ప్రభుత్వ పాలనలో అవినీతి చేసినప్పుడు.. దానిని ప్రశ్నించే హక్కు ఇప్పుడు గెలిచిన ఎమ్మెల్యేకు ఉంటుంది.నేను అదే పనిచేస్తే దానికి వారు సమాధానం చెప్పలేక.. నన్ను వ్యక్తిగతంగా టార్గెట్‌గా చేసుకుని,చెల్లెలు వరస అవుతానని కూడా చూడకుండా నాపై సభ్యసమాజం సిగ్గుపడే విధంగా వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి మురికి వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి నాయకులను జగన్‌రెడ్డి ఎందుకు వెనకేసుకు వస్తున్నారో అర్థం కావటం లేదు.

అసలు మహిళలపై ఇలాంటి మాటలు ఎందుకు మాట్లాడావ్ అని ప్రశ్నించాల్సింది పోయి.. ప్రసన్న కుమార్‌రెడ్డి ఇంటిపై దాడి గురించి మాట్లాడుతున్నాడంటే జగన్ ఆలోచన తీరు ఎలా ఉందో మనకి అర్థం అవుతుంది. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేకు అన్యాయం జరిగితే.. తన బిడ్డకు అన్యాయం జరిగినట్లుగా భావించి ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు దగ్గర నుంచి పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరూ, నారా భువనేశ్వరి, బీజేపీ నాయకురాలు పురందేశ్వరి అందరు కలిసి నాకు రక్షణ కవచం లాగా నిలిచారు. ఈ విషయంపై జాతీయ మహిళ కమిషన్‌కు ఫిర్యాదుచేశారు. త్వరలోనే రాష్ట్ర పతికి కూడా ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలిపారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో

# పన్ను ఎగవేతలకు అడ్డుకట్ట

- రెవెన్యూ రాబడి పెరిగేలా అధికారులు కృషి చేయాలి
- మరింత బాధ్యతాయుతంగా పనిచేసి ఆదర్శంగా ఉండాలి
- సిబ్బంది సమష్టి కృషితో ఈ ఏడాది పన్ను వసూళ్లలో వృద్ధి
- ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నుల శాఖల మంత్రి పయ్యావుల కేశవ్




అమరావతి (చైతన్యరథం): మన రాష్ట్రం వాణిజ్య పన్నుల శాఖ అధికారుల పనితీరు దేశానికే ఆదర్శమని, వారు పనితీరులో ఎవ్వరికీ తీసిపోరని ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. శుక్రవారం తాడేపల్లిలోని రాష్ట్ర వాణిజ్య పన్నుల సంస్థ కార్యాలయంలో జేసీ, డీసీ (జాయింట్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్) లతో ఏర్పాటు చేసిన రెవెన్యూ వర్క్ షాపు కార్యక్రమానికి మంత్రి పయ్యావుల కేశవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ తమ అనుభవాన్ని ఉపయోగించి మరింత ఆదాయాన్ని ఆర్జించేలా కృషి చేయాల్సిన ఆవశ్యకత మనందరిపై ఉందన్నారు. అధికారులు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని వ్యాపారాలు చేసుకొనే ఏ ఒక్కరికీ ఇబ్బందులు కలగకుండా పన్ను ఎగవేతలకు అడ్డుకట్ట వేసి జీఎస్టీ ఆదాయాన్ని పెంచాలన్నారు. ఇందులో ఏ ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వ పరంగా అధికారులకు అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వానికి రాష్ట్రంలో పెట్టుబడులు ఎంతముఖ్యమో అదే విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కూడా అంతే ముఖ్యమన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది పన్నుల వసూళ్లలో వృద్ధి సాధించామని, ఇందుకు టీమ్‌గా పనిచేసిన సిబ్బందిని అభినందిస్తున్నానన్నారు. ఇదే స్ఫూర్తిని ఇక ముందు కూడా కొనసాగించాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయిందని, మరింత బాధ్యతాయుతంగా అధికారులు, సిబ్బంది పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నెలలోపు శాఖ ప్రగతిలో మార్పులు తప్పనిసరిగా కనిపించాలన్నారు.

***ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతులపై దృష్టి పెట్టాలి***

మన దగ్గరున్న డేటాని ఆధారం చేసుకుని వ్యవస్థలో లోపాలతో పన్నులను ఎగ్గొట్టేవారికి మనం అంటే ఏమిటో చూపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. అదే స్ఫూర్తిని తీసుకుని తాను కూడా ఎంతో ఇష్టంగా పనిచేస్తున్నానన్నారు. ఇదే స్ఫూర్తితో ఉద్యోగులు కూడా సమర్థవంతంగా తమ సేవలను రాష్ట్రాభివృద్ధి కోసం ఉపయోగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 5 సంవత్సరాల యాక్షన్ ప్లాన్‌తో ముందుకు వెళుతోందన్నారు.

ఇతర రాష్ట్రాల నుంచి మన రాష్ట్రంలోకి అక్రమంగా వచ్చే ఆయిల్, తదితర దిగుమతులు చేసుకునే వాళ్లు పన్ను వసూళ్లు నుంచి తప్పించుకోకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని వాటిని సమర్థవంతంగా అరికట్టాలన్నారు. అక్రమ రిజిస్ట్రేషన్లను సమర్థవంతంగా అరికట్టే విధంగా ఇతర శాఖలతో కలసి జాయింట్ కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేసుకుని సంయుక్త తనిఖీలతో వాటిని సరిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేసినప్పుడే మనం ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల మన ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు వారసత్వంగా వచ్చాయని, వాటిని సరిచేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. పన్నుల ఆదాయాన్ని పెంచేలా పనిచేసిన వారికి అవార్డులు అందిస్తామని మంత్రి తెలిపారు. యానాం నుంచి మన రాష్ట్రానికి డీజిల్ దిగుమతి అవుతుందనే సమాచారం ఉందని అలాంటి వాటిపై అధికారులు దృష్టి సారించాలని మంత్రి సూచించారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న పెండింగ్ రెవెన్యూ బకాయిలను వసూలు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వ్యవస్థలో ఉన్న లోపాలను ఉపయోగించుకుని పన్ను ఎగ్గొట్టే వారిని గుర్తించి, పన్నులు వసూలు చేస్తే ఆదాయం పెరుగుతుందన్నారు.

ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ మాట్లాడుతూ అధికారులు అన్ని విషయాలను క్షుణ్ణంగా పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. జీఎస్టీ ఫైలింగ్ అప్పుడు సేకరించిన డేటా మనకు ఉపయోగపడుతుందన్నారు. అధికారుల అనుభవం శాఖ రెవెన్యూ పెరిగేలా ఉపయోగపడుతుందన్నారు. దేశంలో వేరే రాష్ట్రాలతో పోల్చుకుంటే మన వాణిజ్య పన్నుల శాఖ పనితీరు చాలా మెరుగ్గా ఉందన్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని చాలా స్మార్ట్‌గా పనిచేయాలన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి రెవెన్యూ రాబడులు పెరగాల్సి ఉందన్నారు.

రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు ఏ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సమాచారం, ఆన్ లైన్ సమాచారాన్ని ఉపయోగించుకుని రెవెన్యూ రాబడులను పెంచామన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది రెవెన్యూ వసూళ్లు బాగా పెరిగాయన్నారు. టీమ్ వర్క్‌గా సిబ్బంది అందరూ పనిచేయడం వల్లే ఇది సాధ్యపడిందన్నారు. ఏ రోజుకారోజు ప్రత్యేక కార్యాచరణతో, పనితీరు సూచికలతో రెవెన్యూ రాబడి పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. వాణిజ్య పన్నుల శాఖ అవిశ్రాంత, వినూత్న ప్రయత్నాల కారణంగా ఈ ఏడాది జూన్‌లో నికర జీఎస్టీ వసూళ్లలో రాష్ట్రం 7.10% వృద్ధి సాధించిందని బాబు ఏ తెలిపారు.

కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్, కార్యదర్శి రవి శంకర్, రాష్ట్ర పన్నుల ప్రత్యేక కార్యదర్శి సౌమ్య నూతలపాటి, రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ డి. రమేష్, రాష్ట్రంలోని వాణిజ్య పన్నుల శాఖకు చెందిన జేసీలు, డీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అడ్డుపడుతున్న జగన్

- పురాణాల్లో రాక్షసులకు ప్రతిరూపమే నేటి వైసీపీ నేతలు
- 2027 డిసెంబర్‌కి పోలవరం పూర్తి
- బనకచర్లపై జగన్‌వి అవగాహన లేని మాటలు
- మీడియాతో మంత్రి నిమ్మల రామానాయుడు



విశాఖపట్నం (చైతన్యరథం): పురాణ కాలంలో రాక్షసులకు.. ఆధునిక కాలంలో వైసీపీ వారికి పెద్ద తేడా లేదని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. శుక్రవారం భీమిలి నియోజకవర్గంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలసి మీడియాతో మాట్లాడారు. పురాణ కాలంలో లోకకళ్యాణం కోసం రాజులు యజ్ఞాలు, యాగాలు చేస్తే వాటిని రాక్షసులు అడ్డుకుని అపవిత్రం చేసి, యజ్ఞ ఫలం ప్రజలకు అందకుండా చేసేవారన్నారు. అలాగే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం విజన్ -2047కి అనుగుణంగా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలనే ధ్యేయంతో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో మేళవించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే వాటిని అడ్డుకునేందుకు వైసీపీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి మొదలు, ఆ పార్టీ నేతలు అనేకమంది అడుగడుగునా కుట్రలు చేస్తే, అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి నిమ్మల దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేమని చేతులెత్తేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, తాజాగా మళ్ళీ పోలవరం ఎత్తు గురించి, సముద్రంలోకి పోయే వృథా జలాల గురించి కనీస అవగాహన లేకుండా మాట్లాడారని నిమ్మల ఘాటుగా విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో 45.72 మీటర్ల ఎత్తులోనే పోలవరం ప్రాజెక్ట్ నిర్మిస్తామని 100 వేదికలపై 100 సార్లు చెప్పినా ఎత్తు తగ్గిస్తున్నారనే అబద్ధాన్ని పదేపదే చెబుతూ దానిని నిజంగా భ్రమింపజేసేందుకు జగన్ వృథా ప్రయాస పడుతున్నారని మంత్రి నిమ్మల తప్పుబట్టారు.

**పోలవరాన్ని ముంచేసి నేడు తప్పుడు మాటలు**

పోలవరానికి అన్ని రకాల అన్యాయం చేసింది జగన్ ప్రభుత్వం అన్న విషయం హైదరాబాద్ ఐఐటి నిపుణుల బృందం కూడా నిర్ధారించిందని మంత్రి నిమ్మల చెప్పారు. జగన్ హయాంలో రివర్స్ టెండరింగ్, ఏజెన్సీల మార్పు, ఎగువ కాపర్ డ్యామ్ నిర్మాణంలో 17 నెలల జాప్యం వంటి విషయాలను దృష్టిలో పెట్టుకుని డయాఫ్రం వాల్ దెబ్బ తినడానికి మానవ తప్పిదమే కారణమని ఐఐటి నిపుణుల బృందం చెప్పిన విషయాన్ని మరోసారి గుర్తు చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు 72 శాతం పూర్తికాగా 2019లో అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం కేవలం మూడు శాతం పనులు మాత్రమే చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ సంవత్సర కాలంలో పోలవరం ప్రాజెక్టు పనులు ఆరు శాతం చేశామన్నారు. ఆంధ్రుల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుని 2027 డిసెంబర్ మాసాంతానికి పూర్తి చేసి తీరుతామని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. తద్వారా పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఆశయం నెరవేర్చి ఆ ప్రాంతంతో సహా రాష్ట్రం మొత్తాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. కరవు పీడిత ప్రాంతమైన రాయలసీమ వరకు గోదావరి వరద జలాలను తీసుకెళ్లాలనే కృత నిశ్చయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నారన్నారు.

2014లో రాష్ట్ర విభజన కంటే కూడా గత వైసీపీ పాలనలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగిందని మంత్రి చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వెంటిలేటర్ మీద ఉంటే, సీఎం చంద్రబాబు పరిస్థితిని సరిదిద్ది నేటికి ఐసీయూ లోకి తీసుకొచ్చారని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి వెనుకబడిన ప్రకాశం జిల్లాకు అండగా నిలుస్తామని మంత్రి చెప్పారు. హంద్రీనీవాను జగన్ నిలిపేస్తే, చంద్రబాబు కాలువ పనులు పూర్తి చేసి రాయలసీమకు నీరందించారన్నారు. జగన్‌కు తలకాయలు అయినా మామిడికాయలు అయినా ఒక్కటే.. తొక్కించుకుంటూ పోతున్నాడన్నారు. గంజాయి బ్యాచ్‌లు, బ్లేడ్ బ్యాచ్‌లు, బెట్టింగ్ మాఫియాను పరామర్శిస్తూ, దేశంలో ఎక్కడా లేని విధంగా వారికి విగ్రహాలు పెట్టడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను సీఎం చంద్రబాబు కోరుతుంటే, మరలా జగన్ అధికారంలోకి రాడనే భరోసా ఇవ్వమంటున్నారని, ఆ స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చాడని మంత్రి దుయ్యబట్టారు.

**ఉత్తరాంధ్రపై జగన్ కపట ప్రేమ**

అధికారంలో ఉన్నప్పుడు ఉత్తరాంధ్ర మీద జగన్ కపట ప్రేమ చూపించాడు. విశాఖలో రిషికొండను బోడిగుండు కొట్టించి, విలాసవంతమైన ప్యాలెస్ కట్టి రూ.500 కోట్లు వృథా చేశాడు. నేడు ఇది అటు పర్యాటకానికి ఇటు ప్రభుత్వానికి పనికిరాకుండా పోయిందని నిమ్మల ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖను ఆర్థిక , పర్యాటక, సినీ ఇండస్ట్రీకి కేంద్రంగా చేసేందుకు సీఎం చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను నాడు వాజపేయ్ హయాంలో, నేడు మోదీ హయాంలో ప్రైవేట్ పరం కాకుండా కాపాడింది చంద్రబాబేనని నిమ్మల గుర్తు చేశారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తీసుకొచ్చేలా పోలవరం ఎడమ కాలువ పూర్తి చేసేందుకు నేడు 12 వందల కోట్ల రూపాయలు కేటాయించి పనులు చేస్తున్నామన్నారు. వంశధార-నాగవళి, నాగవళి- చంపావతి అనుసంధానం, వంశధార స్టేజ్-2, తోటపల్లి బ్యారేజ్ పనులు త్వరితగతిని పూర్తి చేయడానికి చర్యలు తీసుకున్నట్లు మంత్రి రామానాయుడు వివరించారు.

**బనకచర్లపై అవగాహన లేని మాటలు**

పోలవరం నుండి వృథాగా పోయే 3000 టీఎంసీల నీటిలో 200 టీఎంసీలు వాడుకునేలా పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించినట్లు మంత్రి చెప్పారు. ఈ విషయమై జగన్‌కు కనీస అవగాహన లేకుండా పొరుగు రాష్ట్రాలకు మేలు జరిగేలా గోదావరిలో మిగులు జలాలు లేవని మాట్లాడటం రాష్ట్రానికి ద్రోహం చేయటమేనని నిమ్మల ధ్వజమెత్తారు. 1975 నుంచి 2024 వరకు గణాంకాలు తీస్తే ప్రతి ఏడాది సగటున 3000 క్యూసెక్కుల నీరు వృథాగా సముద్రంలోకి పోయినట్లు తెలుతోందని కేంద్ర ప్రభుత్వం తేల్చిన గణాంకాలను రామానాయుడు స్పష్టంగా వివరించారు. జగన్‌కు అవగాహన లేదని, అతడు అబద్ధాలకోరు అనడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు.

# సైబర్ నేరాలపై ఉక్కుపాదం

- నూతన చట్టంపై త్వరలో సమగ్రమైన నివేదిక
- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చట్ట సవరణ బిల్లు
- డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణరాజు



అమరావతి (చైతన్యరథం): సైబర్ నేరాపలై ఉక్కుపాదం మోపే విధంగా ప్రస్తుతం ఉన్న చట్టానికి మరింత పదును పెట్టే విధంగా వచ్చే శాసనసభ సమావేశాల్లో చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్ట నున్నట్లు శాసనసభ పిటిషన్ల కమిటీ ఆలోచిస్తున్నట్లు ఆ కమిటీ చైర్మన్, శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణరాజు తెలిపా రు. పటిష్టమైన చట్ట రూపకల్పనకు హెూం, ఐటీ శాఖ కార్యదర్శు లతో శు క్రవారం అసెంబ్లీ భవనంలో తన చాంబర్‌లో శాసనసభ పిటిషన్ల కమిటీ సమావేశంలో సమగ్రంగా చర్చించినట్లు తెలిపా రు. కమిటీ సభ్యులు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నం ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగ న్మోహన్ పాల్గొన్నారు. అనంతరం మీడియాతో వివరాలు వెల్లడిం చారు. రాష్ట్రంలో సైబర్ క్రైమ్స్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే పలు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ఈ అంశంపై శాసనసభ పిటిషన్ల కమిటీ కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ వల్ల రాష్ట్రంలోని ఎంతోమంది అమాయకులు మోసపోతున్నారని, వీటికి సంబంధించి కేవలం 4 శాతం కేసు లు మాత్రమే రిజిస్టరు అయ్యాయని, మొత్తం రూ.960 కోట్లు మేర మోసం జరిగిందని వివరించారు. ఇందులో రూ.300 కోట్ల వరకూ రికవరీ చేయడం జరిగిందని గత ఏడాది నివేదిక లు వెల్లడిచేస్తున్నట్లు తెలిపారు. ఈ లెక్కన ఏడాది దాదాపు రూ.30 వేల కోట్ల వరకూ సైబర్ మోసాలు జరుగుతున్నట్లు తెలిపారు. మోస పూరిత యాప్స్‌ను రూపొందించే వారిపై, సిస్టమ్స్‌లో వాటిని లోడ్ చేసే వారిపై కేసులు పెట్టే అవకాశం ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం లేదని, అయితే ఆ చట్టానికి సవరణ చేయడం ద్వారా గ్రాస్ రూట్ లెవిల్‌లో క్రైమ్ సిండికేట్ మొత్తాన్ని నియంత్రించే విధంగా నూతన చట్టాన్ని తీసుకురాను న్నామన్నారు. ఇందుకు సంబంధించి సమగ్రమైన నివేదికను తమ కమిటీ త్వరలో శాసనసభ స్పీకర్‌కు నివేదించనున్నట్లు తెలిపారు.

### డిజిటల్ అరెస్టు విధానమే లేదు

డిజిటల్ అరెస్టు చేసినట్లు మోసపూరితమైన కాల్స్, సందేశాలు రావడం వల్ల ఎంతోమంది అమాయకులు భయ భ్రాంతులకు గురై ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్న సంఘ టనలు చోటు చేసుకుంటున్నాయి. అసలు డిజిటల్ అరెస్టు అనే విధానమే లేదని, ఇటువంటి మోసపూరితమైన కాల్స్, సందేశాలకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఇటు వంటి మోసాలకు సంబంధించిన సమాచారాన్ని 1930కు వెంటనే ఫిర్యాదు చేస్తే తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. 40 మంది ఆపరేటర్లు మూడు షిఫ్టుల్లో పనిచేసే విధంగా సీఐడీ శాఖ కాల్ సెంటర్‌ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖులతో పలు మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయించే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నామని చెప్పారు. ఏడాది కాలంలో ఈ సైబర్ క్రైమ్స్‌ను పూర్తిగా అరికట్టే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలనేది తమ కమిటీ యొక్క ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్సు కూడా ఎంతో పారదర్శకంగా పనిచేస్తున్నదని, లక్ష్యానికి మించి దాదా పు 10 లక్షల ట్రాన్సాక్షన్స్ ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా జరి గాయని తెలిపారు. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా కూడా సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

శాసనసభ పిటిషన్ల కమిటీ సభ్యులు పల్లా శ్రీనివాస రావు మాట్లాడుతూ ముఖ్యంగా నాలుగు రకాలైన సైబర్ క్రైమ్స్ ద్వారా ప్రజలను మోసగించడం జరుగుతున్నద న్నారు. తక్కువ వడ్డీ రుణాల యాప్స్, బెట్టింగ్ యాప్స్, కాల్ సెంటర్ల ద్వారా పోర్న్ వీడియోలు..లింకులు పంపించడం, బ్యాంక్ ఓటీపీలను అడగ టం ద్వారా సైబర్ మోసాలు జరుగుతున్నాయన్నారు. ఇటు వంటి నేరాలను నియంత్రించేందుకు ప్రభుత్వం తన వంతు కృషి చేస్తున్నదని తెలిపారు. ప్రజలు కూడా వీటి విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరస్తుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అంతకు ముందుకు శాసనసభ కమిటీ హాలులో చైర్మన్, శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణరాజు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ శాస నసభ పిటిషన్ల కమిటీ సమావేశంలో శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, డిప్యూటీ సెక్రటరీ కె.రాజ కుమాం హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ తది తరులు పాల్గొన్నారు.

## రాయలసీమ ద్రోహి జగన్‌రెడ్డి

- ప్రాజెక్ట్‌ల పూర్తికి సీఎం చంద్రబాబు కృషి
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి (చైతన్యరథం): జగన్ హయాంలో ప్రచారం ఎక్కువ, పని తక్కువ అని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విమ ర్శించారు. సీఎం చంద్రబాబు ప్రణాళి కాబద్ధంగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. అదే సమయంలో సంక్షేమానికీ పెద్ద పీట వేస్తున్నారన్నా రు. శక్రవారం మీడియాతో మంత్రి మండిపల్లి మాట్లాడుతూ ఐదేళ్ల జగన్ పాలనలో రాయలసీమ ప్రాజెక్ట్‌లు అంతులేని నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. సీఎం చంద్రబాబు దృఢ సంకల్పంతో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసేందు కు చర్యలు తీసుకుంటున్నారన్నారు. హంద్రీనీవా, గాలేరునగరి, తెలుగుగంగ వంటి ప్రాజెక్టులకు తీసుకొచ్చింది తెలుగుదేశం ప్రభు త్వాలే. సీమ ప్రాజెక్టులకు బీజం పడింది టీడీపీ ప్రభుత్వాల హయాం లోనే. లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసిన జగన్..రాయలసీమలో ఒక్క అర్థవంతమైన ప్రాజెక్ట్‌ను కూడా పూర్తి చేయలేదు. వైసీపీ హయాంలో హంద్రీనీవా పనులు నిలిచిపోయాయి. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ అంటూ ప్రజలను మోసం చేశారు. వైసీపీ హయాంలో ప్రాజెక్టులు పూర్తి చేయకుండా గిమిక్కులతో ప్రజలను నమ్మించాలని చూశారు. ప్రజలు తప్పులను మర్చిపోతారు కానీ ద్రోహాన్ని క్షమించరు. అందుకే ప్రతిపక్ష హెూదా కూడా లేకుండా జగన్‌కు బుద్ధి చెప్పారు. అయినా తీరు మార్చుకోకుండా నేడు రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధిని వైసీపీ నేతలు అడ్డుకుంటున్నారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు బుద్ధి తెచ్చుకోవాలి. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు సహకరించకపోయినా ఫరవాలేదు.. అడ్డుకునే కుట్రలకు మాత్రం పాల్పడవద్దని మంత్రి మండిపల్లి హితవు పలికారు.

### మూడుసార్లు గెలిపిస్తే గడికోట చేసిందేమిటి?

రాయచోటి ప్రజలు మూడుసార్లు గెలిపిస్తే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఈ ప్రాంతానికి శాపంగా మిగిలారు. తన రాజకీయ జీవితాన్ని కాపాడుకోవడానికి ఇప్పుడు డ్రామాలు చేస్తున్నాడు. అభివృద్ధి పేరుతో రాయచోటి ప్రజలను దోచుకున్నాడు. ఆయన హయాంలో రాయచోటిలో చిన్న అభివృద్ధి పనికూడా జరగలేదు. మూడు సార్లు ఎమ్మెల్యేగా ఉండి ఒక్క మంచి పని చేశారా? నేడు రాజకీయ బతుకు దెరువు కోసం పాకులాడుతున్నాడు. శ్రీకాంత్ రెడ్డి కుట్రలకు బలి కావటానికి ప్రజలు సిద్ధంగా లేరు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. అభివృద్ధినే ఎంచుకుంటారు కానీ కుట్రలను కాదని మంత్రి మండిపల్లి స్పష్టం చేశారు.

## అర్హులందరికీ పథకాలు అందించడమే లక్ష్యం

- ప్రజల్లోకి వెళ్లి వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- జగన్ ప్రభుత్వ నిర్వాకంతోనే విద్యుత్ భారాలు
- కూటమి ప్రభుత్వంలో కరెంట్ ఛార్జీలు పెంచలేదు
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



పల్నాడు (చైతన్యరథం): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలో హెూం మంత్రి వంగలపూడి అనితతో కలిసి శుక్రవారం మంత్రి గొట్టిపాటి పర్యటించారు. ఈ సందర్భంగా రూ. 1.5 కోట్లతో నిర్మించిన జలాల్‌పురం - పరస రోడ్డును స్థానిక శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్‌తో కలిసి మంత్రులు ప్రారంభించారు. అనంతరం రూ.1.75 కోట్లతో నిర్మించనున్న ఉంగుటూరు - కంభంపాడు రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తరువాత సుపరిపాలనలో - తొలి అడుగు, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రులు పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాల అమల తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా క్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ప్రారంభించిన ప్రతీ పథకాన్ని అర్హులైన అందరికీ అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ఇచ్చిన మాట ప్రకారం దేశంలో ఎక్కడాలేని విధంగా సామాజిక భరోసా పెన్షన్ల మొత్తాన్ని పెంచి 64 లక్షల మంది లబ్ధిదారులకు ఏడాదికి రూ.33,000 కోట్లతో పెన్షన్ అందిస్తున్నామన్నారు. ఎన్నికల హామీల్లో చెప్పిన విధంగా ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ పథకం కింద ఒకే రోజు రూ.10,000 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం అమలుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అమ్మఒడి ద్వారా ఇద్దరు పిల్లలకు నగదు సహాయం చేస్తానని మాటిచ్చిన జగన్మోహన్ రెడ్డి, ఆచరణలో ఒక్కరికే అమలు చేసి రాష్ట్రంలోని పిల్లల తల్లులందరినీ మోసం చేశాడని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. కుటుంబ సాధికార సారథులు (కేఎస్ఎస్) ప్రతి ఇంటికీ వెళ్లి పథకాల అమలు తీరును ప్రజలకు వివరించి, వైసీపీ నేతల దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. సంక్షేమ పథకాల అమలులో ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి లబ్ధి జరిగేలా చూడాలని కేఎస్ఎస్ లకు సూచించారు.

హింసా రాజకీయాలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ దూరంగానే ఉం టుందని మంత్రి గొట్టిపాటి వ్యాఖ్యానించారు. వైసీపీ నేతలు హింసను ప్రేరే పించే విధంగా మాట్లాడడం తగదన్నారు. పల్నాడులో సొంత కార్యకర్తను కారుతో తొక్కించి కనీసం ఆస్పత్రిలో చేర్చకుండా పక్కన పడేసి వెళ్లిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిది అన్నారు. ఇటువంటి చర్యతో వైసీపీ కార్యకర్తల పట్ల, ప్రజల పట్ల జగన్ బాధ్యత ఏంటో అందరికీ అర్థమవు తుందని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. ఇకనైనా వైసీపీ నేతలు రెచ్చగొట్టే చౌకబారు మాటలు మానుకోవాలని హితవు పలికారు. వైసీపీ నేతలు తమ పంథా మార్చుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

### కూటమి ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు పెంచలేదు..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే సుమారు 75 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్‌కు ట్రాన్స్ ఫార్మర్, స్తంభాలతో కలిపి ప్రభుత్వానికి రూ.2.40 లక్షల వ్యయం అవుతుందని, దీనితో పాటు అన్నదాతకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ నిర్ణయాలు, నిర్లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ పథకాలను వెనక్కి తిప్పి పంపడం వల్లే ప్రస్తుతం...రాష్ట్ర ప్రజలు విద్యుత్ భారం మోయాల్సివస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు పెంచలేదని స్పష్టం చేశారు. ప్రజలందరికీ 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు రైతులకు పగటి పూటే 9 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయడానికి కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# పోలీసులపై బెదిరింపులు చట్టరీత్యా నేరం

- ఎస్పీని భయపెట్టాలని చూస్తావా?
- జగన్‌రెడ్డి వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం
- మీది రాజకీయ పార్టీనా? ఫ్యాక్షనిస్టు గ్రూపా?
- జగన్, వైసీపీ బ్యాచ్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



మంగళగిరి (చైతన్యరథం): పోలీసులను బెదిరిస్తున్న జగన్.. పోలీసులపై ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్న వైసీపీ సోషల్ మీడి యా మూకలపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శు క్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం కుంభకోణంలో సిట్ దర్యాప్తు ముమ్మరం చేయడంతో వైసీపీ నేతలకు కళ్లలో భయం.. కాళ్లలో వణుకు మొదలై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. కారు దిగితే శాంతి భద్రత లకు విఘాతం కలుగుతుందని ఎస్పీ అభ్యంతరం తెలిపితే ఆయన మీద రౌడీషీట్ పెడతావా జగన్? అవగాహన లేకుండా వంశీ మంచివాడు అంటారా? ఒక దళితుడిని కొట్టి హైదరాబాద్‌లో బంధించిన వ్యక్తి మంచివాడా? దళితున్ని కొడితే నీకేం జాలి కలగలేదా? చెవిరెడ్డి నీతిపరుడా..కోట్లాది రూపాయలు కొట్టేసిన ఆయనను అరెస్ట్ చేస్తే జగన్‌కు బాధ కలిగిందా? ముద్దాయిలను చూస్తే జగన్‌కు ఎందుకు అంత ప్రేమ? ఉచ్చనీచాలు మరచి సభ్య సమాజంలో మహిళలుంటారని కూడా లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడి చరసాల పాలైన పోసానిని చూస్తే జగన్‌రెడ్డికి గుండె చెరువై పోయిందట? మహిళా ఎమ్మెల్యేపై ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడిన మాటలకు మీకు ఎందుకు గుండె చెరువు అవ్వలేదు జగన్‌రెడ్డి? తప్పులు చేసిన ఓఎస్‌డీ కృష్ణమోహన్‌ను చూస్తే గుండె తరుక్కు పోయిందటా? ధనుంజయ్‌రెడ్డి లాంటి మంచి వ్యక్తిని ఇంతవరకు చూడలేదంటా రా? ఇలాంటి వారికోసం బాధపడుతున్న మీరు.. మరి మూడు మాస్క్ లు అడిగినందుకు దళిత డాక్టర్ సుధాకర్‌ను దారుణంగా రోడ్డుపై ఈడ్చి చంపారు..అప్పుడు మీ గుండె ద్రవించలేదా జగన్‌రెడ్డి? మీ ఎమ్మెల్సీ దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను దారుణంగా చంపి డోర్ డెలివరీ చేస్తే దానికి ఇప్పటికీ కారణం చెప్పలేదు.. చంపినోడికి పూలదండలు వేశారు.. మీ వేధింపులు తాళలేక అబ్దుల్ సలాం కుటుంబం రైలు కిందపడి చనిపోయారు.. ఆనాడు వేధించిన పోలీసులను మీ సంగతి చూస్తా అని అనలేదే జగన్‌రె డ్డి? అని ప్రశ్నించారు. మైనార్టీలు అంటే మీకు అంత చులకనా? వరప్రసాద్ అనే దళిత బిడ్డ ఇసుక అక్రమ రవాణాపై ప్రశ్నిస్తే పోలీస్‌స్టేషన్‌లో గుండు కొట్టించారు.. ఆ పోలీసులకు సినిమా చూపించలేదే? ఆ పోలీసులను ప్రశ్నించలేదేమి? ఆ పోలీసులు రిటైర్డ్ అయినా మీ సంగతి తేలుస్తామనలేదే? వరప్రసాద్ ఒక ఎస్సీవాడనా? ఒక దళితుడనా? అదే చెవిరెడ్డి అయితే కన్నీరు బొటబొటా కారేవి కదా? చీరాల కిరణ్ మాస్క్ పెట్టుకోలేదని వెంటబడి కొట్టారు. మరి ఆ పోలీసులను ఏమనలేదే? దళితులను పోలీసులు కొడితే అభినందిస్తారా? ఒం ప్రతాప్ కల్తీ మద్యంపై ప్రశ్నిస్తే చెట్టుకు వేలాడదీసి చంపారు? అతని సెల్‌ఫోన్ ఆ పోలీస్ ఆఫీసర్ తీసుకున్నాడు.. ఇప్పటికీ ఇవ్వలేదు.. మరి ఆ పోలీసులను ప్రశ్నించలేదే? ఇప్పటి హోంమినిస్టర్ అనిత, ఎం.ఎస్.రాజులు కడపలోని మీ పులివెందుల నియోజకవర్గంలో చనిపోయిన దళిత మహిళ నాగమ్మ కుటుం బాన్ని పరామర్శించడానికి వెళితే వారిపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారు.. మీ పాలనలో దళితులపైనే ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టిన వండర్ ఫుల్ పోలీసులు ఉన్నారు? మీ ఐదేళ్ల పాలనలో డీజీపీని కలవడానికి కూడా అనుమతి ఇవ్వలేదని మండిపడ్డారు.

**ఎస్పీపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడతావా?**

గత ఐదేళ్ల పాలనలో జరిగిన విషయాలు మరచి మాట్లాడుతున్నాడు. బంగారుపాళ్యంలో మీరు కారు దిగితే శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని చెప్పిన ఎస్పీపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతావా? ఆయన వ్యక్తిత్వం హననం చేస్తావా? ఎస్పీని భయపెట్టాలని చూస్తావా? మీ ప్రభుత్వం వచ్చాక చిత్తూరు ఎస్పీపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిస్తావా? రౌడీషీట్ పెడతామని చెప్పడం అతన్ని బెదిరించడం కాదా? ఎస్పీ రిటైర్డ్ అయినా లాక్కొస్తానంటున్నారు.. నువ్వెవరు లాక్కొని రావడానికి? ఎస్పీకి సినిమా చూపిస్తానంటావా... మద్యం కుంభకోణంలో మీరు కొట్టేసిన డబ్బులతో తీసిన సినిమాలు చూపిస్తావా? ఎస్పీకి ఇంకా 25 ఏళ్ల సర్వీస్ ఉంది. అప్పటికీ ఆయ న డీజీ అవుతాడు.. నువ్వు జైల్లో ఉంటావో.. లండన్‌లో ఉంటావో..ఎక్కడ ఉంటావో నీకే తెలియని పరిస్థితి. వైసీపీ ఒక రాజకీయ పార్టీ అనుకోవాలా? ఫ్యాక్షనిస్టు గ్రూపు అనుకోవాలా? ఫ్యాక్షనిస్టుల మాటలకు, జగన్ మాటలకు ఏమైనా తేడా ఉందా పాత్రికేయులే చెప్పాలి? అని కోరారు. నాటి జగన్ పాలనలో పోలీసులను ఆర్టికల్ 19 ఎప్పుడూ అమలు చేయలేదు. నేడు జగన్ స్వేచ్ఛగా తిరుగుతున్నాడు. తెనాలి వెళ్లారు.. పొదిలి వెళ్లారు..బంగారుపాళ్యం వెళ్లారు..సత్తెనపల్లి వెళ్లారు ఎక్కడికి కావాలంటే అక్కడికి వెళ్లారు..ఆనాడు మా చంద్రబాబును వెళ్లనిచ్చారా? అని ప్రశ్నించారు. నాడు చట్ట విరుద్ధంగా పనిచేసిన పోలీసులకు సినిమా చూపిస్తానని జగన్ ఎందుకు అనలేదు? నేడు మద్యం కుంభకోణంలో సిట్ విచారణతో వణుకిపోతూ.. డైవర్షన్ పొలిటిక్స్ చేస్తూ.. ఇష్టం వచ్చినట్లు మాట్లాడు తున్నారు..ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్నారు.. ఎస్పీపై పోస్టు పెట్టిన గొట్టిపాటి వంశీకృష్ణతో పాటు.. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన జగన్‌పై కేసు పెట్టి వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు.

## అంతర్జాతీయ స్థాయికి మద్యం కుంభకోణం

- ఈడీ త్వరితగతిన విచారణ జరపాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): ఏపీ మద్యం కుంభకోణం అంతర్జాతీయ స్థాయికి చేరిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి తెలిపారు. మోదీ పెహల్గాం టెర్రరిస్ట్‌లపై తీసుకున్న చర్యలు చూశాం..అలాగే ఆర్థిక ఉగ్రవాదులపై కూడా చర్యలు తీసు కోవాలని ప్రజలు కోరుతున్నారు..ఈడీ అధికారులు చిన్న చిన్న వాటిపై చర్యలు తీసుకుంటా రు. కానీ మద్యం కుంభకోణంలో చాలా మంది పేదల ప్రాణాలు పోయాయి..ఢిల్లీ లిక్కర్ కేసు, కాళేశ్వ రంపై ఈడీ విచారణ చేపడుతుంది..అలాగే ఏపీలో జరిగిన భారీ లిక్కర్ స్కాంపై కూడా చర్యలు తీసుకో వాలని కోరారు. రూ.3200 కోట్ల మద్యం కుంభ కోణం.. 30వేల మంది ప్రాణాలు బలిగొన్న ఈ వ్యవ హారంపై త్వరితగతిన విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో వైసీపీ నేతల దోపిడీ దేశ సరిహ ద్దులు దాటింది..ఆ డబ్బు సరిహద్దులు దాటించిన వైసీపీ నేతలకు గోల్డ్ మెడల్ ఇవ్వాలి. రూ.50 కోట్లు పెట్టి కుక్క పిల్లను కొన్నాను అని ఒక వ్యక్తి సోషల్ మీడియాలో పెడితే అది ఫేక్ అని తెలియక ఈడీ వెంటనే స్పందించింది. అలాగే ఏపీ మద్యం కుంభకోణంపై కూడా విచారణ చేయాలని కోరారు.

### ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లపై

## మంత్రుల కమిటీ సమావేశం

**రూల్ ఆఫ్ రిజర్వేషన్లపై చర్చ - ఇతర రాష్ట్రాల్లో తీర్పులపై అధ్యయనం**



అమరావతి (చైతన్యరథం): ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌పై వెలగపూడి సచివాలయంలో శుక్రవారం మంత్రులు డోలా బాలవీరాంజనేయస్వామి, గుమ్మడి సంధ్యా రాణి, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్‌తో కూడిన మంత్రుల కమిటీ, పలువురు ఉన్నతాధికా రులు సమావేశమయ్యారు. ఇతర రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు తీరు, పలు కేసుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌పై న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులపైనా సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ అంశంపై మరొకసారి సమావేశం కావాలని మంత్రుల కమిటీ నిర్ణయించింది. ఈ అంశంపై మరింత అధ్యయనం చేసి ఎవరికీ ఇబ్బందులు లేకుండా నిర్ణయం తీసుకుంటామని మంత్రుల కమిటీ తెలిపింది.

## వైసీపీ పాలన ఉత్తరాంధ్రకు శాపం

- ఇష్టానుసారంగా దోచుకుతిన్నారు
- అన్ని రంగాలను నాశనం చేశారు
- చంద్రబాబు అభివృద్ధి చేస్తుంటే కుట్రలు
- ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



మంగళగిరి (చైతన్యరథం): గత ఐదేళ్లు వైసీపీ పాలకుల అరాచ కాలకు ఉత్తరాంధ్ర ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతికారని.. ఉత్త రాంధ్రను దోపిడీ దౌర్జన్యాలకు అడ్డాగా మార్చి పీక్కుతిని నేడు సిగ్గులేకుండా దెయ్యాలు వేదాలు వల్లించినట్లు వైసీపీ నేతలు ఉత్తరాంధ్ర అభివృద్ధిపై మాట్లాడటం సిగ్గుచేటని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ధ్వజమెత్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శు క్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి పాలనలో ఉత్తరాంధ్ర అభివృద్ధి నేడు పరుగులు పెడుతుందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రను జగన్‌రెడ్డి ఉత్తుత్తి ఆం ధ్రాగా మార్చాడు. మూడు రాజధానుల పేరుతో ఉత్తరాంధ్రలో అరాచకాలు, దౌర్జనాలు చేశారు.. ప్రజలు భయపడేలా చేశారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు చాలా గౌరవం గా స్వేచ్ఛగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే.. నేడు అన్ని రంగాల్లో ఉత్తరాంధ్ర అభివృద్ధి వైపు దూసుకెళ తుందన్నారు. దీని కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. గత పాలకులు ఉత్తరాంధ్రను ఎలా దోపి డీ చేశారో చూశాం. రుషికొండకు బోడిగుండు కొట్టి ఒక వ్యక్తి కోసం రూ.500 కోట్లు ఎలా దుర్వినియోగం చేశారో చూశాం. అలాగే ల్యాండ్ కబ్జాలు, భూ ఆక్రమణలకు పాల్పడ్డారు. ప్రజలను హింసించారు. వైసీపీ బాధితులు చాలా మంది నేడు పెద్ద ఎత్తున గ్రీవెన్స్‌కు వస్తున్నారు. కూటమిపై విశ్వాసంతో ఉత్తరాంధ్ర ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారు. ఆ కృతజ్ఞతతో భోగాపురం ఎయిర్ పోర్ట్, స్టీల్ ప్లాంట్ అభివృద్ధితో పాటు యుద్ధప్రాతిపదికన ఉత్తరాం ధ్రలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరు గుతున్నాయి. గిరిజన యూనివర్సిటీని కూడా అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై గత ఐదేళ్ల వారి ఏమి చేశారో వైసీపీ నాయకులు ఆత్మ పరిశీలన చేసుకుని మా ట్లాడాలని హితవుపలికారు. ఉత్తరాంధ్ర వాసి అశోక్ గజపతిరాజు కు గవర్నర్ పదవి ఇచ్చిన కూటమికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

చైతన్యరథం

# మిథున్‌రెడ్డికి సుప్రీం బిగ్‌షాక్

**- ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత**



ఢిల్లీ: మద్యం కుంభకోణం కేసులో (ఏ4) నిందితుడు, వైసీపీ ఎంపీ పీవీ మిథున్‌రెడ్డికి సుప్రీంకోర్టులో పెద్ద షాక్ తగిలింది. మద్యం కేసులో ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సర్వోన్నత న్యాయ స్థానం నిరాకరించింది. ఈ కేసులో చార్జిషీట్ దాఖలు చేసిన విధానంపైనా సుప్రీంకోర్టు ప్రశ్నలు లేవనెత్తింది. ఏ-4 నింది తుడుగా ఉన్న మిథున్ రెడ్డిని ఇప్పటి వరకు అరెస్టు చేయకపోవడానికి కారణమేంటని నిలదీసింది. అరెస్టు చేయ కుండా ఛార్జిషీట్ ఎలా దాఖలు చేశారని జస్టిస్ పార్థివాలా, జస్టిస్ మహదేవన్‌ల ధర్మాసనం సిట్ తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. దీంతో ఈ కేసును విచారి స్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) తరపు న్యాయవాది..ఆయన ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో ఆలస్యమైందన్నారు. విచారణలో ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు ఎలాంటి కారణాలు కనిపించడం లేదని కోర్టు అభిప్రాయపడింది. అనంతరం ముందస్తు బెయిల్ కోసం మిథున్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. లొంగిపోవడానికి సమయమిచ్చేందుకు కూడా సుప్రీంకోర్టు విముఖత చూపింది. కాగా మద్యం కేసులో ముందస్తు బెయిలు కోసం మిథున్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను ఇటీవల ఏపీ హైకోర్టు కొట్టేయ డంతో, ఆ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

మద్యం కుంభకోణం కేసులో మిథున్‌రెడ్డిపై సిట్ అధికారులు ఇప్పటికే లుకౌట్ సర్క్యులర్ (ఎల్వోసీ) జారీ చేశారు. ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన నేపథ్యంలో... విదేశాలకు పారిపోకుండా అడ్డుకునేందుకు ఈ ఎల్వోసీ ఇచ్చారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టేసే అవకాశముందని ముందే గ్రహించిన మిథున్ రెడ్డి అప్పటికే అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ప్రస్తుతం ఆయన ఎక్కడ దాక్కున్నారో తెలుసుకునేందుకు సిట్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. మద్యం కుంభకోణం కేసు వెలుగులోకి వచ్చిన తర్వాత మిథున్‌రెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లిపోవటం ఇది రెండోసారి. ఈ కుంభకోణంలో సిట్ దర్యాప్తులో తన ప్రమేయం బయటపడిందని తెలియగానే మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ కోసం మార్చిలో హైకోర్టుకు వెళ్లారు. అప్పటికి ఆయనను ఈ కేసులో నిందితుడిగా చేర్చకపోవడంతో కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టేసింది. తనను అరెస్టు చేస్తారేమోననే భయంతో మిథున్‌రెడ్డి అప్పట్లో అజ్ఞాతంలో ఉంటూనే.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కోర్టులో విచారణ కొనసాగినంత కాలం అరెస్టు నుంచి మధ్యంతర రక్షణ కల్పిస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలివ్వటంతో బయటకొచ్చారు. ఇప్పుడు మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.

# విశాఖలో ఏషియన్ రోలర్ స్కేటింగ్ పోటీలు

**- నిర్వహణపై శాప్‌చైర్మన్ రవినాయుడు సమీక్ష**

**- ఆర్కిటెక్చర్ల సలహాలు తీసుకోవాలని సూచన**

విశాఖపట్నం (చైతన్యరథం): ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ 2027లో ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల నిర్వహణను ఏపీకి కేటాయించిన సందర్భంగా విశాఖపట్టణంలో ఈ పోటీలను నిర్వహించేందుకు రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. అందులో భాగంగా విశాఖపట్టణంలో రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ నిర్వహణకు అనుగుణంగా అంత ర్జాతీయస్థాయి ప్రమాణాలతో స్కేటింగ్ రింక్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు సంబంధించి శాప్‌చైర్మన్ రవినాయుడు, వీఎమ్ఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్, స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ భగీరథ సంబంధిత శాఖాధికారులతో శుక్రవారం వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో సమీక్షించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అనుభవజ్ఞులైన నిష్ణాతులతో దేశానికే తలమానికంగా నిలిచే లా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను నెలకొల్పాలని, భవిష్యత్ తరాలు సైతం సద్వినియోగించుకునేలా నిర్మించాలని సూచించారు. దానికి సంబంధించి దేశంలోనే అత్యుత్తమ అనుభవమున్న ఆర్కిటెక్చర్లతో సంప్రదింపులు జరపాలని, తగిన సూచనలు, సలహాలు తెలుసుకోవాలని సూచిం చారు. శాప్, వీఎమ్ఆర్‌డీఏ సంయుక్తంగా విశాఖ రుషికొండలో వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. ఈ సమీక్షలో శాప్ డైరెక్టర్లు పి.బి.వి.ఎస్.ఎన్.బుచ్చిరాజు, ఎం.డి.రమేష్‌కుమార్, వీఎంఆర్‌డీఏ చీఫ్ ఇంజినీర్ వినయ్‌కుమార్, ఎస్‌ఈలు భవానీశంకర్, బలరామరాజు పాల్గొన్నారు.

# అక్టోబర్ 2 నాటికి చెత్తను క్లియర్ చేస్తాం

- **హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**
- **కూటమి వచ్చాక చెత్తపై పన్ను రద్దు చేశాం**
- **పురపాలక మంత్రి పొంగూరు నారాయణ**
- **అనంతపురంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



అనంతపురం(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సూపర్‌సిక్స్‌లోని హామీలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తుందని పురపాలక, పట్టణాభి వృద్ధి మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం అనంత పురంలోని గుత్తి రోడ్‌లో ఉన్న లెగసీ డంపింగ్ యార్డ్ వద్ద ప్రాసెసింగ్ యూనిట్ (రూ.12.217 కోట్లతో అనంతపురంక్లస్టర్ (6యూఎల్‌బీలు)లో సున్నా అవశేషాలతో బయో-రెమిడియేషన్, బయో మైనింగ్ ద్వారా వారసత్వ వ్యర్థ భూముల పునరుద్ధరణ కార్యక్రమం)ను, అనంతపురం నగరపాలక సంస్థలో రూ.1.70 కోట్ల సాధారణ నిధులతో రోడ్లు, కాలువల నిర్మాణానికి సంబం ధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే దగ్గుపా టి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం లెగసీ డంప్ యార్డ్ ప్రాసెసింగ్‌ను పరిశీలించారు. అంతకుముందు డంపింగ్ యార్డ్‌లో మంత్రి మొక్కలు నాటారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలను కనీస సౌకర్యాల కల్పనకు కట్టుబడి ఉన్నామని, సీఎం ఆదేశాల మేరకు అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో చెత్త డంపులను అన్నింటిని క్లియర్ చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం వదిలి వెళ్లిన 85 లక్షల టన్నుల చెత్తను, ఆర్థిక అవకత వకలతో చేసిన 10 లక్షల కోట్ల అప్పు ఈ ప్రభుత్వానికి వదిలేసి వెళ్లారన్నారు. మన ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడు. గతం లోనే చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని అమలు చేశారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మాలు చేశారు. అనేక పరికరాలు కూడా మున్సిపాలిటీలకు ఇవ్వ డం జరిగింది. గత ప్రభుత్వం వాటిని పక్కన పడేసిందన్నారు. అనంతపురంలో రాబోయే రోజుల్లో 12.3 ఎకరాల డంపింగ్ యార్డ్‌ను మంచి పార్కుగా ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్రం, రాష్ట్రం వాటా ఉన్న నిధులలో గత ప్రభుత్వం స్టేట్ షేర్ విడుదల చేయకుండా పట్టించుకోకపోవడం వల్ల కేంద్ర నిధులు నిలిచి పోయాయని, ప్రస్తుత ముఖ్యమంత్రి ద్వారా మళ్ళీ నిధుల విడుదలకు కేంద్రంతో మాట్లాడారని తెలిపారు. మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన కనీస సౌకర్యాల ఏర్పాటుకు అన్ని చర్యలు చేపడతామని తెలిపారు. అమృత పథకం కింద 8,500 కోట్లతో ప్రతి ఇంటికి ట్యాప్ కనెక్షన్ ఏర్పాటు చేస్తున్నామని, రాబోయే రెండు సంవత్సరాలు ప్రతి ఇంటికి ట్యాప్ కనెక్షన్ ఇచ్చే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. అనంతపురం నగరంతో పాటు తాడిపత్రి, గుంతకల్లు, రాయదుర్గం, గుత్తి, కళ్యాణదుర్గం మున్సిపాలిటీలలో ప్రతి ఇంటికి ట్యాప్ కనెక్షన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, అహుడా చైర్మన్ టి.సి.వరుణ్, నగర పాలక సంస్థ కమి షనర్ బాలస్వామి, పబ్లిక్ హెల్త్ ఎస్‌ఈ రామ్మోహన్ రెడ్డి, ఈఈ ఆదినారాయణ, డిప్యూటీ కమిషనర్ పావని, మున్సిపల్ ఎస్‌ఈ రాజశేఖర్, ఈఈ షాకిర్, పలువురు కార్పొరేటర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు చీకొట్టినా మారని వైసీపీ తీరు

**- అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్రలు**

**- అర్హులందరికీ పథకాలు అందించటమే ప్రభుత్వ లక్ష్యం**

**- సీఎం చంద్రబాబు ఏడాది పాలనతో ప్రగతి పరుగులు**

**- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్**



చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్లలో రూ.30 లక్షల వ్యయంతో తాగునీటి వ్యవస్థ పునరుద్ధరణ పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రతిపాటి పుల్లారావు, పంచాయతీరాజ్ కమిషనర్ తేజ్ భార్గవ్‌తో కలిసి మంత్రి వాసంశెట్టి ప్రారంభించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అదే సమయంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ఏడాది పాలనతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళుతోందన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల జరిగిన నష్టాలను భర్తీ చేసుకుంటూ, ఆర్థిక లోటుపాట్లను సరి చేసుకుంటూ, ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేసుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళు తోందన్నారు. గత ప్రభుత్వంలో చిలకలూరిపేటకు ప్రాతినిథ్యం వహించిన మాజీ మహిళా మంత్రి మేకప్పులకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి, అభివృద్ధి లేకుండా చేసిందని విమర్శించారు. నియోజకవర్గంలో అభివృద్ధి అంతా తెలుగుదేశం హయాంలోనే జరిగిందని, పత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో స్వర్ణ చిలకలూరిపేటగా అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో ప్రతిపక్షానికి నిద్ర పట్టటం లేదని ఎద్దేవా చేశారు. ఒక్క ఛాన్సే జగన్ రెడ్డికి చివరి ఛాన్స్ అన్నారు. ఏదో విధంగా ప్రజల్లో అల్లజడులు సృష్టించి అభివృద్ధిని అడ్డుకునేందుకు జగన్ కుట్ర చేస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య సృష్టించేందుకు జగన్ కుటిల పన్నాగాలు పన్నుతున్నాడన్నారు. ప్రజలు ఛీత్కరించి 11 స్థానాలకు పరిమితం చేసినా వైసీపీకి బుద్ధి రాలేదన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడి వైఖరే సరిగా లేదు.. వైసీపీ నేతల మానసిక పరిస్థితిపై అనుమానాలు వస్తున్నాయి. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కరిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నాం. వచ్చే నెలలో ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ అమలు చేస్తాం. గ్రామాలు, పట్టణాల అభివృద్ధే ధ్యేయంగా నిర్దిష్ట ప్రణాళికతో వెళుతున్నాం. కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళుతుంటే ప్రజలు ఆత్మీయంగా స్వాగతం చెబుతున్నారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తున్నారని మంత్రి సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు, బూత్, క్లస్టర్ ఇన్చార్జిలు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో నిత్యావసరాలు

**- ఆహార నాణ్యతపై అవగాహన, తనిఖీలపై ప్రత్యేక దృష్టి**

**- మార్కెట్ ధరల పర్యవేక్షణపై మంత్రుల బృందం సమావేశంలో పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల**



అమరావతి (చైతన్యరథం): అహార నాణ్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అదే సమయంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించేలా తూనికలు కొలతల శాఖ, ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో మార్కెట్ ధరల పర్యవేక్షణపై మంత్రుల బృందం సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షత వహించగా, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేలా కూటమి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలపై రోజువారీ సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు నియంత్రణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ద్రవ్యోల్బణ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయించామన్నారు. వరిపై మార్కెట్ రుసుమును 2 శాతం నుండి 1 శాతానికి తగ్గించే ప్రతిపాదనపై సమావేశంలో చర్చించామన్నారు. ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని బలోపేతం చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. సిబ్బంది కొరత నివారించేందుకు ఇతర శాఖల నుంచి అర్హులైన ఉద్యోగులకు శిక్షణ ఇచ్చి నియమించుకునే అంశంపై సూచనలు వచ్చాయన్నారు. తూనికలు కొలతల శాఖ, ఫుడ్ సేఫ్టీ విభాగం సంయుక్తంగా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి ప్రాంతాల్లో ఆహార నాణ్యతపై అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు అవగాహన కల్పించి, సన్న రకం ధాన్యం సాగు చేయించేందుకు వ్యవసాయ శాఖ అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రుషికొండను బోడిగుండు చేశారు : ఎంపీ కలిశెట్టి



విజయనగరం (చైతన్యరథం): వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై తెలుగుదేశం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మండిపడ్డారు. రుషికొండను బోడిగుండు చేసి, రూ.500 కోట్లు వృథా చేసి భవనాలు నిర్మించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో ఉత్తరాంధ్రకు వైసీపీ ఏం చేసిందో ఆ పార్టీ నేతలు చెప్పగలరా? అని ప్రశ్నించారు. గత వైసీపీ హయాంలో ఉత్తరాంధ్రను జగన్‌రెడ్డి ఉత్తుత్తి ఆంధ్రగా మార్చేశారని విమర్శించారు. మూడు రాజధానుల పేరుతో జగన్ రెడ్డి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలోనే ఉత్తరాంధ్ర జిల్లాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని ఉద్ఘాటించారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో ఉత్తరాంధ్ర అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు.

## చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యం

**●భీమిలిలో ఇంటింటి ప్రచారం చేపట్టిన మంత్రి నిమ్మల, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**



భీమిలి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం నియోజకవర్గంలోని ఆనందపురం మండలం గిడిజాల గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి పాల్గొన్నారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న నాయకులు, సమస్యల పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ఏడాది పాలనలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అవగాహన కల్పించారు. రాబోయే నాలుగేళ్లలో చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం మండల, వార్డు అధ్యక్షులు, కార్యదర్శులు, కార్పొరేటర్‌లు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**● సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి**



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలంలో ఎల్విన్ పేట గ్రామంలో శుక్రవారం నాడు మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ముందుగా టీడీపీ నాయకులు, గ్రామస్తులు పూలమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైసీపీ ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే చేశామని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు. పింఛన్ రూ.1000 పెంచడానికి జగన్మోహన్‌రెడ్డికి ఐదేళ్లు పడితే చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛను రూ.4000 వేలకు పెంచారని అన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చామని, మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితబస్సు సౌకర్యం కల్పించబోతున్నామని, ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ కూడా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కడ్రక కళావతి, ట్రైకర్ బోర్డు డైరెక్టర్ పువ్వల లావణ్య, కూటమి నాయకులు పాడి సుదర్శన్ రావు, పోలూరు శ్రీనివాసరావు, దామోదర్ రావు, లక్ష్మణరావు, వెంపటాపు భారతి, నిమ్మక సింహాచలం, దివాకర్, దొరబాబు, చిన్నా, బాల, నాగమణి, కృష్ణ పండా, వెంకట్రావు, దాసు, ధర్మరావు, రమేష్, కొండలరావు, జానకి, రామారావు, సీబేశ్వరరావు, సుందర్ రావు, బలరాం, చిట్టిబాబు, రాజు, మురళి, శరత్, రాజు, రామకృష్ణ, బుజ్జేశ్వరరావు, ప్రసాదరావు, భాస్కర్ రావు, అప్పలస్వామి, కోటి, శరత్ కుమార్, అనీష్, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధి కూటమి ప్రభుత్వం పెద్దపీట



జమ్మలమడుగులో ఇంటింటి ప్రచారం చేపడుతున్న టీడీపీ నేత భూపేష్



పాతపాడేరులో కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేస్తున్న టీడీపీ శ్రేణులు



విజయవాడ నగరంలో ప్రచారం చేపడుతున్న బుద్దా వెంకన్న



అనంతపురం అర్బన్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపడుతున్న టీడీపీ నేత వై.వి.బి



అరకు వ్యాలీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపడుతున్న కిడారి



ఒంగోలు పట్టణంలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న ఎంపీ మాగుంట



విజయవాడ నగరంలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎంపీ కేశినేని



మాచర్లలో తొలి అడుగు కార్యక్రమం చేపడుతున్న టీడీపీ నాయకులు



విజయవాడలో స్థానికులతో కలిసి ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే గద్దె



విజయవాడ నగరంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న టీడీపీ నేత రఫీ



పుట్టపర్తిలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి



గిద్దలూరులో స్థానికుల సమస్యలను నోట్ చేసుకుంటున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి



కొవ్వూరులో ప్రజలకు అవగాన కల్పిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



అనపర్తి నియోజకవర్గంలో యువనాయకుడు మనోజ్‌రెడ్డి ప్రచారం



శింగనమలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



యర్రగొండపాలెంలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న టీడీపీ శ్రేణులు



నంద్యాలలో మంత్రితో కలిసి పర్యటిస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం



తాళ్లపూడి (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి తెలిపారు. తాళ్లపూడి, పెద్దేవం, వేగేశ్వరపురం అన్నదేవరపేటలో అభివృద్ధి కార్యక్రమాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే దృఢసంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నట్లు చెప్పారు. గత ఐదేళ్ల కాలంలో ప్రజలంతా ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి అనే పదానికి అర్థం లేకుండా చేశారని విమర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ చైర్మన్ పద్మశ్రీ, నాయకులు పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశాం



కొత్తవలస (చైతన్యరథం): ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేశారని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. కొత్తవలస పంచాయతీ చీపురువలస గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి, సమస్యలు తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలపై వివరించారు. అనంతరం గ్రామ మహిళలు ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# సాగునీటి ఇబ్బందులు తొలగిస్తాం : యార్లగడ్డ

## •యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు




గన్నవరం (చైతన్యరథం): గన్నవరం నియోజవర్గంలో రైతుల సాగునీటి ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు గ్రామానికి వచ్చిన యార్లగడ్డ ముందుగా రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి గ్రామంలో పర్యటించిన ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటూ వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతీరును లబ్ధిదారులు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ ఏడాది కాలంలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతోపాటు గన్నవరం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ... గన్నవరం నియోజకవర్గంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగునీటి కొరత ఏర్పడిందని దీని నివారణకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కాలువ కింది గ్రామాల్లో సాగునీటి కొరతను తీర్చేందుకు ఏలూరు కాల్వకు గరిష్టంగా నీటిని విడుదల చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. పోలవరం కాలువ పరివాహక ప్రాంతంలో తన సొంత నిధులతో అందించిన మోటార్ల ను ఏర్పాటు చేసుకుని రైతులు సాగునీటి ఇబ్బందులను అధిగమించాలని సూచించారు. ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలన్నారు. గన్నవరం నియోజకవర్గంలో యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుతో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని వివరించారు. మల్లవల్లి, వీరపనేనిగూడెం పారిశ్రామిక వాడల్లో మరో రెండేళ్లలో పూర్తిస్థాయిలో పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని ఇవి పూర్తయితే సుమారు 15 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని నిరుద్యోగ యువతకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# తలసేమియా రన్ ఏర్పాట్ల నిర్వహణపై సమీక్ష




విశాఖపట్టణం (చైతన్యరథం): విశాఖ ఆర్.కె.బీచ్ రోడ్డులో ఈనెల 19న ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల సహాయార్ధం చేపడుతున్న తలసేమియా రన్, మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్ల నిర్వహణపై శాప్ ఛైర్మన్ రవినాయుడు, వీఎమ్ఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, ఎన్టీఆర్ ట్రస్ట్ ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అడుసుపల్లె గోపీ ఈరోజు వీఎమ్ఆర్డీఏ కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవినాప్రతీయుడు మాట్లాడుతూ తలసేమియా రన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా, సమర్ధవంతంగా నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. తాగునీరు, మెడికల్, అంబులెన్స్, సెక్యూరిటీ, పార్కింగ్, స్టాల్స్, ట్రాఫిక్, కంట్రోల్ రూమ్‌లను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. అవసరమైతే స్వచ్ఛంద సంఘాలను సమన్వయం చేసుకోవాలన్నారు. అనంతరం ట్రస్ట్ ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ రన్ ప్రారంభం నుంచి ముగింపు వరకూ పక్కా నిఘాతో పర్యవేక్షించాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతీఒక్కరూ ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలన్నారు. అలాగే వీఎమ్ఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ మాట్లాడుతూ కార్యక్రమంలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ప్రతీ పాయింట్ దగ్గర వలంటీర్లు జాగ్రత్త చర్యలు పాటించాలన్నారు. ఈ సమీక్షలో శాప్ డైరెక్టర్లు పి.బి.వి.ఎస్.ఎన్.బుచ్చిరాజు, ఎమ్.డి.రమేష్ కుమార్, వైజాగ్ వాలంటీర్స్ ఫౌండర్ సతీష్, శాప్, వీఎమ్ఆర్డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే శిరీష



పలాస (చైతన్యరథం): రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పలాస ఎమ్మెల్యే గౌతుశిరీష తెలిపారు. రైతులు అభిమానం చూర గొనేలా నూతన పాలకవర్గ సభ్యులు పనిచేయాలని కోరారు.గురువారం వజ్రపుకొత్తూరు పీఏసీఎస్ అధ్యక్షుడిగా కణితి సురేష్‌చౌదరి, డైరెక్టర్లగా రాపాక శాంతమూర్తి, కొత్తూరు అప్పారావుతో ప్రమాణస్వీకారం చేయించి నియామక పత్రాలు అంద జేశారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రైతులు పక్షపాతన్నారు. వైసీపీహయాంలో కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని 41 వేలఓట్లు మెజార్టీతో గెలిపించి అండగా నిలిచారన్నారు. మాజీ మంత్రి గౌతు శివాజీ మాట్లాడుతూ... రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎరువులు. విత్తనాలు అందిండంలో ముందుచూపుతో వ్యవహరించాలన్నారు. పని చేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు.కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు సూరాడ మోహనరావు, అగ్నికులక్షత్రియ కార్పోరేషన్ డైరక్టరు పుచ్చ ఈశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి కర్ని రమణ, క్లస్టరు ఇన్‌చార్జులు దువ్వాడ హేంబాబుచౌదరి, అర్సవెల్లి ఉమామహేశ్వరరావు, శశి, టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి విఠల్, మాజీ ఎంపీపీ వసంతస్వామి, కణితి అప్పయ్య చౌదరి, రవి, నెయ్యిల సూర్యనారాయణ పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించేలా జగన్ వ్యవహారశైలీ : కళా



చీపురుపల్లి (చైతన్యరథం): జగన్ మోహన్‌రెడ్డి రాజకీయ నాయకుడిగా వ్యవహరించడానికి అర్హత లేదని ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు విమర్శించారు. జగన్ అండ్ కంపెనీ అలజడులు సృష్టించి రోడ్ల మీదకొచ్చి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించేలా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం రామలింగాపురంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైఎస్ జగన్ సహా ఆ పార్టీ నేతలు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేలా సలహాలు ఇవ్వాల్సింది పోయి రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల కాలంలో రాక్షస పాలన చేసి రాష్ట్రాన్ని ఏం బాగుచేశారంటూ వైకాపా నాయకులను ప్రశ్నించారు. ఉత్తరాంధ్రకు ఏదో చేశానని మాట్లాడే బొత్స సత్యనారాయణ.. ఈ ప్రాంతానికి ఏమి చేశారో చెప్పాలని నిలదీశారు.

# అభివృద్ధి, సంక్షేమం దిశగా దూసుకుపోతున్న రాష్ట్రం



విజయనగరం (చైతన్యరథం) :ఆంధ్రప్రదేశ్లో సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రజలకు మంచి పాలన అందిస్తుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ఆధ్వర్యంలో విజయనగరంలో 8, 9, 24, 25, 26 డివిజన్లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఏపీలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై దేశం మొత్తం మీద మంచి చర్చ జరుగుతోందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజల ఇంటికే సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు.

## టీడీపీకి రాజీనామా చేసిన అశోక్ గజపతి



విజయనగరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి పార్టీ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌కు పంపించారు. తక్షణమే తన రాజీనామాను ఆమోదించ వలసిందిగా కేంద్ర మాజీమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు కోరారు. తెలుగుదేశం పార్టీలో తనకు ఎన్నో అవకాశాలు ఇచ్చినందుకు పూసపాటి అశోక్ గజపతిరాజు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్గా నియమితులైన సంగతి తెలిసిందే.

## సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ధూళిపాళ్ళ

**●పొన్నూరు మండలంలో టీడీపీ ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం**



పొన్నూరు (చైతన్యరథం): సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా పొన్నూరు మండలంలోని నందూరు మరియు చిన్న ఇటికింపాడు గ్రామాలలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామంలోని ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రాలను అందజేసి గ్రామంలో వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. నాబార్డ్ ఆర్ఐడీఎఫ్ నుంచి రూ.కోటితో నిధులతో ఆర్అండ్‌బీ నుంచి నందూరు వరకు బీటీ రోడ్, మరియు చిన్నఇంటికింపాడు వరకు కోటి రూపాయాలతో బీటీ, సీసీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. నందూరు గ్రామంలో దాత జొన్నలగడ్డ ప్రసాద్ జ్ఞాపకార్థం హిందూ స్మశాన వాటికలో దహన ఘటిక, పలు అభివృద్ధి పనుల కోసం రూ.10 లక్షలు విరాళంగా ఇవ్వగా... దహన ఘటిక నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. అనంతరం ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ... వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగిందన్నారు. కూటమి పాలన రాకతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారని, ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా పరిపాలన సాగుతుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం వైపు నడిపించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపి కేశినేని శివనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎ.ఎమ్.సి చైర్మన్ కొఠారు సత్యనారాయణ ప్రసాద్



విజయవాడ (చైతన్యరథం): జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన కొఠారు సత్యనారాయణ ప్రసాద్ ఎంపి కేశినేని శివనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు సంఘం అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావులతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ ను ఎ.ఎమ్.సి ఛైర్మన్ గా నియమితులైన కొఠారు సత్యనారాయణ ప్రసాద్ కలుసుకున్నారు.. తనపై నమ్మకంతో మార్కెట్ యార్డ్ ఛైర్ పర్సన్‌గా అవకాశం కల్పించినందుకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)కు కొఠారు కృతజ్ఞతలు తెలిపారు.

## పెదకూరపాడులో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మంత్రులు

**● తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం**



పెదకూరపాడు (చైతన్యరథం): మండలం కంభంపాడులో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవి, నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. రూ.1.50కోట్లతో నిర్మించిన జలాలపురం రోడ్డును ప్రారంభించి, రూ.2 కోట్లతో కంభంపాడు నుండి ఉంగుటూరు వరకు నిర్మించనున్న తారు రోడ్డుకు శంకుస్థాపన చేశారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రానున్న నాలుగు సంవత్సరాల్లో కూటమి ప్రభుత్వం అమలు చేయనున్న కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయకత్వం ఏపీకి వరం : ఎమ్మెల్యే నసీర్

**●విజనరీ లీడర్‌తో ఏపీలో సుపరిపాలన**

**●ఏడాదిలోనే అధోగతి నుంచి పురోగతి సాధించాం**

**●గుంటూరు నగరంలోని 57వ డివిజన్‌లో "సుపరిపాలన-తొలి అడుగు" నిర్వహణ**



గుంటూరు (చైతన్యరథం): విజనరీ లీడర్ నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్‌ను అధోగతి నుంచి అద్భుతమైన రాష్ట్రంగా తీర్చుదిద్దుతున్నామని, అందుకే రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం వరమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. "సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలిఅడుగు" కార్యక్రమంలో భాగంగా నగరంలోని 57వ డివిజన్ లో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు నసీర్‌కు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే నసీర్ అన్ని వీధుల్లో పర్యటిస్తూ ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరిస్తూ ముందుకు కదిలారు. స్థానిక సమస్యలపై ప్రజలతోపాటు ఆ ప్రాంతానికి చెందిన నాయకులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధిలో సరికొత్త చరిత్ర లిఖిస్తున్నామని వెల్లడించారు. ఈ ప్రాంతవాసుల కల నందివెలుగు ఫ్లైఓవర్ నిర్మాణాన్ని అత్యంత వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందించబోతున్నామని తెలిపారు. 19వ తేదీన నందివెలుగు బ్రిడ్జి శంకుస్థాపనకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరవ్వాలని పిలుపునిచ్చారు. ఈ బ్రిడ్జి నిర్మాణం డెల్టా- గుంటూరు ప్రాంతానికి అనుసంధానంగా ఉంటుందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గుంటూరు నగరం మళ్లీ అభివృద్ధి పథాన పయనిస్తోందని చెప్పారు. గత ఐదేళ్ల కాలంలో యూజీడీ పనుల అలసత్వం, విపరీతమైన అవినీతి, చేతగానితనంలో నగరాభివృద్ధి 20 ఏళ్లు వెళ్లిందని విమర్శించారు. అప్పటి నాయకులు ఎమ్మెల్యే పదవిని కేవలం వ్యాపారాలకు మాత్రమే ఉపయోగించుకున్నారని, అందుకే గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధిలో అట్టడుగుకు వెళ్లిందని పేర్కొన్నారు. కేవలం ఏడాది కాలంలో నియోజకవర్గంలో ప్రతి ప్రాంతంపై ప్రత్యేక కార్యాచరణ ద్వారా అభివృద్ధి అడుగులు వేశామని తెలిపారు. క్రమపద్ధతిలో అన్ని వార్డుల్లో సమగ్ర ప్రగతి సాధిస్తామని స్పష్టం చేశారు.

## వ్యర్థాల రీసైక్లింగ్‌తో పర్యావరణానికి మేలు : గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): లెగసీ వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్ల వల్ల పర్యావరణానికి మేలు కలగడమే కాక, ఆర్థిక వ్యవస్థ మరియు సామాజిక ప్రయోజనాలు కలుగుతాయని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్వచ్ఛ గుడివాడకు చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని పురపాల సంఘ డంపింగ్ యార్డ్ ప్రాంగణంలో..... స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో రూ.3.09 కోట్లతో ఏర్పాటు చేసిన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్‌ను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కూటమి నేతలతో కలిసి రీసైక్లింగ్ యంత్రాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు అనేక విధాలుగా కృషి చేస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గుడివాడ పట్టణ సుందరీకరణ ప్రణాళికలు రూపొందించి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే రాము చెప్పారు. తాజాగా ప్రారంభించిన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఆయన అన్నారు... లెగసీ వ్యర్థాల ప్రాసెసింగ్ ద్వారా, రీసైకిల్ చేయదగిన పదార్థాలను వేరు చేసి, తిరిగి ఉపయోగించవచ్చున్నారు. తద్వారా సహజ వనరుల వినియోగాన్ని తగ్గించడమే కాక, వాయు, నీటి కాలుష్యాలను నియంత్రించ వచ్చున్నారు. ప్రస్తుత వర్షాకాల సీజన్ దృష్టిలో ఉంచుకొని పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు కూడా అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే రాము పట్టణ ప్రజానీకానికి ఎమ్మెల్యే రాము సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ మనోహర్, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, గోర్జి సత్యనారాయణ, లోయ శివాజీ, జనసేన నాయకులు కొలుసు రాజా, కూటమి నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## టెండర్ దశకు చేరిన గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేజ్ - 3

**●ఈ ప్రొక్యూర్మెంట్ టెండర్లను ఆహ్వానిస్తూ అధికారిక ప్రకటన**

**●రూ.48 కోట్ల నిధులతో ఫేజ్-3 రహదారి నిర్మాణానికి టెండర్ ప్రకటన**

**●సుదీర్ఘ నిరీక్షణకు తెరదించి మరో ఎన్నికల హామీ నెరవేర్చిన పెమ్మసాని**



గుంటూరు (చైతన్యరథం): "ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణం నా ప్రజలకు, గుంటూరు రవాణా అభివృద్ధిని మలుపుతిప్పే రహదారి అవుతుంది. ఇది కేవలం రోడ్ కాదు గుంటూరు యొక్క ప్రగతికి పునాది." అని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు నగర అభివృద్ధికి మరొక కీలక అడుగుగా ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్-3 నిర్మాణం వేగంగా ముందుకు సాగుతోంది. రూ.48 కోట్ల అంచనా వ్యయంతో జరుగనున్న ఈ ప్రాజెక్టుకు సీఆర్‌డీఏ ఇటీవలే అనుమతులు జారీ చేసింది. ఇప్పుడు అధికారికంగా ఈ పనుల కోసం ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటిఫికేషన్ కూడా విడుదలైంది. ఈ నేపథ్యంలో పెమ్మసాని ఆయన తన ఆనందం వెలిబుచ్చారు. జూలై 18 నుంచి ఆగస్టు 1 వరకు టెండర్ దాఖలు ప్రక్రియ కొనసాగనుంది. ఈ నిర్మాణం పూర్తయిన తర్వాత జేకేసీ కాలేజీ రోడ్ నుంచి పెదపలకలూరు రోడ్ వరకు సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న రహదారి పూర్తి అవుతుంది. ఈ రహదారి ప్రధానంగా పల్నాడు వైపు నుంచి గుంటూరు వైపుగా వచ్చే ట్రాఫిక్‌ను డైవర్ట్ చేయడంలో ఉపయోగపడనుంది. పెమ్మసాని గతంలో ఎన్నోసార్లు ఈ ప్రాజెక్టు పురోగతి గురించి అధికారులతో కలిసి సమీక్షించారు. నష్టపరిహార సమస్యలు, భూ స్వాధీనం వంటి సవాళ్లను అధిగమించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. రూ.6.73 కోట్ల నష్టపరిహారాన్ని ప్రజలకు చెల్లించేందుకు ఆయన చొరవ తీసుకున్న విషయం తెలిసిందే. ఈ ప్రక్రియకు తోడ్పడిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, మున్సిపల్ శాఖమంత్రి పి.నారాయణకి, సీఆర్డీఏ అధికారులకు, జీఎంసీ అధికారులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక సంస్థల నిధులు సద్వినియోగం చేస్తాం



## మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడి

నెల్లూరు, (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు త్వరలోనే వస్తాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన నిధులను కేంద్రం విడుదల చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానిక సంస్థల నిధులను వాటికే కేటాయిస్తామన్నారు. గత ప్రభుత్వం లాగా ఆ నిధులను కూటమి ప్రభుత్వం వాడుకోదని స్పష్టం చేశారు. సర్పంచ్‌లు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు తమ ప్రాంతాలు అభివృద్ధి చేసుకునేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. గతంలో సచివాలయాలు ప్రారంభించి పూర్తి చేయకుండా వదిలేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఈ వ్యవస్థను గాడిలో పెట్టడానికి చర్యలు చేపట్టిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను ఇంటింటికీ వెళ్లి అధికారులు పంపిణీ చేశారని.. వారటీర్ వ్యవస్థ లేకుండానే అమలు చేశారని పేర్కొన్నారు. జలజీవన్ మిషన్ కింద రూ.28వేల కోట్లు కేంద్రం ఇస్తామంటే, కనీసం రూ.2వేల కోట్లు కూడా గత ప్రభుత్వం వినియోగించుకోలేదని విమర్శించారు. తల్లికి వందనం కింద నిధులను తల్లి అకౌంట్‌లో జమ చేశామని వెల్లడించారు. మంత్రి లోకేష్ చిత్తశుద్ధిగా పథకం అమలు చేసిన తీరును అందరూ అభినందిస్తూ జెడ్పీ మీటింగ్‌లో తీర్మానం చేశామన్నారు. నాడు, నేడులో భాగంగా జిల్లాలో అసంపూర్తిగా నిలిచిన పాఠశాలల భవనాల పనులను పూర్తి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.



ఒంగోలు, (చైతన్యరథం): పట్టణంలో రైల్ పేట, క్లావ్ పేట, కబాడిపాలెంలో జరిగిన “సుపరిపాలనలో తొలి అడుగు” కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యుడు, దామచర్ల జనార్ధన్ రావు స్థానిక నాయకులు




త్రిపురాంతకం మండలం డీవీఎన్ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు, మండల కూటమి నాయకులు కార్యకర్తలు

# గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

## సుపరిపాలనలో తొలిఅడుగులో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

గిద్దలూరు, (చైతన్యరథం): గ్రామాలను అభివృద్ధి చేయటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ధ్యేయమని గిద్దలూరు శాసనసభ్యుడు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా రాచర్ల మండలం, చోళ్ళవీడు గ్రామంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గారు ఇంటింటికి తిరిగి ఏడాది పాలనా కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు మహిళలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు.



ఏడాది పాలన పై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా గ్రామంలోని సమస్యలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామసభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ పాలకులు అరాచక పాలనతో రాష్ట్రాన్ని దివాళా తీయిస్తే, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి సంక్షేమాన్ని అందించటం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటమే లక్ష్యంగా పాలన సాగిస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని ఒక్కొక్కటికిగా అమలు చేస్తున్నామని, ప్రజలకు మేలు చేయటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఇచ్చిన వినతులను స్వీకరించి వాటిని పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్లు గోపిరెడ్డి జీవన్ రెడ్డి, దుత్తా బాల ఈశ్వరయ్య, మాజీ జడ్పీటీసీ బత్తిని వెంకటేశ్వర రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజశేఖర్, బత్తిని రామకృష్ణ, గోతం వెంకట రంగయ్య, దూదేకుల అల్లావలి, గొల్ల రామాంజనేయులు, పిడతల శేఖర్ రెడ్డి, బత్తిని కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొడవలూరులో ఇంటింటికీ టీడీపీ

## పాల్గొన్న వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి

కొడవలూరు, (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కొవ్వూరు నియోజకవర్గం కొడవలూరు మండలం గండవరం గ్రామపంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి సంవత్సరం రోజుల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఆలం మాలకొండయ్య, ఇరిగేషన్ ప్రెసిడెంట్ కంచి ఈశ్వర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ బ్రహ్మానంద రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు బచ్చు సురేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఒక్కరికే అమ్మఒడి,, అందరికీ తల్లికి వందనం

## మంత్రి నారా లోకేష్‌కు అభినందన తీర్మానం ఆమోదం

నెల్లూరు, (చైతన్యరథం): గత వైసిపి ప్రభుత్వం అమలు చేసిన అమ్మ ఒడి పథకానికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం సమానం కానే కాదని, మూడు రెట్లు అధికంగా, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు లబ్ధి చేకూరిందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. శాసనమండలి సభ్యుడు బల్లి కళ్యాణ చక్రవర్తి, ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, కలెక్టర్ ఆనంద్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా



హాజరయ్యారు. ముందుగా జడ్పీ మాజీ చైర్మన్ బాల చెన్నయ్యకు సంతాపం తెలియజేశారు. అనంతరం సభ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, రాష్ట్ర విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు విద్యాశాఖ మంత్రి యువ నాయకుడు నారా లోకేష్ శ్రీకారం చుట్టారన్నారు. తల్లికి వందనం పథకాన్ని అద్భుతంగా అమలు చేసిన మంత్రి నారా లోకేష్ ను అభినందిస్తూ కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించారు. జిల్లా వ్యాప్తంగా తల్లికి వందనం పథకం ద్వారా మూడు లక్షల 74 వేల , 345 మందికి లబ్ధి చేకూరింది అన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో సుమారు 40,000 మంది విద్యార్థుల తల్లులకు తల్లికి వందనం వర్తించింది అని తెలిపారు. గత ప్రభుత్వంలో కేంద్ర ఆర్థిక సంఘం నిధులను పక్కదారి పట్టించారని, కూటమి ప్రభుత్వం కేంద్ర ఆర్థిక సంఘం నిధులను పంచాయతీలకే అందించి స్థానిక సంస్థలను బలోపేతం చేస్తున్న గొప్ప ప్రభుత్వం తమదని తెలియజేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో మోహన్ రావు వివిధ శాఖల అధికారులు జడ్పిటిసి సభ్యులు పాల్గొన్నారు.

# బనగానపల్లెలో సుపరిపాలనలో తొలిఅడుగు

## ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధనరెడ్డి

బనగానపల్లె, (చైతన్యరథం): ఇంటింటికీ తెలుగుదేశం” కార్యక్రమంలో శుక్రవారం మంత్రి బీసీ జనార్ధనరెడ్డి బనగానపల్లె నియోజకవర్గం కొలిమిగుండ్ల మండలం తుమ్మలపెంట గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను ప్రత్యక్షంగా కలవడం జరిగింది. తదనంతరం గ్రామంలో 20 లక్షల రూపాయలతో సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా గత ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రతి కుటుంబానికి అందిన సంక్షేమ వివరాలను ప్రజలకు తెలియజేశారు. సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల ప్రజల జీవితాల్లో వస్తున్న మార్పును వివరించారు. ప్రజల సమస్యలు వారి వద్దకే వెళ్లి విని పరిష్కరించాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు, కూటమి నాయకులు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అనంత నగరాభివృద్ధే లక్ష్యం

**సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

అనంతపురం, (చైతన్యరథం): అనంతపురం నగరంలోని 1వ డివిజన్ ఎర్రనేల కొట్టాలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పురపాలక శాఖామంత్రి డాక్టర్ నారాయణ, అనంపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఇంటింటికీ



వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రతి ఇంటి వద్ద మంత్రి ఎమ్మెల్యేకు మంచి స్పందన లభించింది. ప్రజలు పథకాల అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరు ఎలా ఉందని మంత్రి నారాయణ ఆరా తీశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో నగరాభివృద్ధి జరుగుతుందని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో నగరంలో పలు కార్యక్రమాలు చేపట్టామన్నారు. నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చూస్తారన్నారు. ఏడాదిలోని అభివృద్ధి అంటే ఏంటో నగర ప్రజలకు చూపించామని ఎమ్మెల్యే దగ్గుపాటి వెల్లడించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తావన్నారు.డంపింగ్ యార్డులో అక్టోబర్ రెండు నాటికి చెత్త లేకుండా చేస్తామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వంకలకు ప్రొటెక్షన్ వాల్స్ నిర్మిస్తామన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా.. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు.

# తక్షణం డ్రైనేజీ పనులు ప్రారంభించండి

**ఆళ్లగడ్డ అధికారులకు మునిసిపల్ మంత్రి నారాయణ ఆదేశం**

ఆళ్లగడ్డ, (చైతన్యరథం): మండలం పడకండ్ల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగులోభాగంగా ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో పాల్గొన్న పురపాలకశాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. పడకండ్ల ఎస్సీ కాలనీలో పర్యటించి కాలనీవాసులకు డ్రైనేజ్ సమస్య ఉందని



తెలియజేయగా 25 లక్షల రూపాయల నిధులు వెంటనే మంజూరు చేసి తక్షణం కాలువ పనులు ప్రారంభించాలని, ఉన్నతాధికారులకు మంత్రి నారాయణ ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఎప్పుడూ కూడా ఇలా స్వయంగా మంత్రులే వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలందరి మంచి కోరే ప్రభుత్వమని అన్నారు. అడిగిన వెంటనే ఆళ్లగడ్డ మున్సిపాలిటీ అభివృద్ధికి 3.5 కోట్ల రూపాయలు మంజూరు చేసిన మంత్రి నారాయణకు ఆళ్లగడ్డ పట్టణ ప్రజలందరి తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా కూడా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక హామీని నెరవేరుస్తున్నారని. వైసీపీ నాయకులకు ఎలా పరిపాలించాలో కూడా తెలియదని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ విమర్శించారు.

# రూ.3,873 కోట్లతో హంద్రీ నీవా ప్రాజెక్టు పనులు

**ఇంటింటికీ టీడీపీలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

పుట్టపర్తి, (చైతన్యరథం):రాయలసీమ జిల్లాలకు రూ.3,873 కోట్లతో సాగునీరు ,త్రాగునీరు అందించే హంద్రీ నీవా ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ జిల్లాలోని రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని ,సుమారు 6. 03 లక్షల ఎకరాలకు నీరు అందుతుందనీ తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కోవెలగుట్లపల్లిలో నిర్వహించిన ఇంటింటికి కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రూ.866 కోట్ల వ్యయంతో రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో సుమారు 32 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు తప్పకుండా



అందిస్తామని ఇదే కూటమి ప్రభుత్వ పాలనకు నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో పోలవరం నిర్మాణం, అమరావతి రాజధాని నిర్మాణ పనులు, స్టీల్ ప్లాంట్లు, పోర్టులు పనులు, వ్యవసాయ సబ్సిడీ పరికరాలు మంజూరుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. అంతేకాకుండా పేదలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి రూ15 వేలు, మెగా డీఎస్సీ ద్వారా యువతకు ఉద్యోగాలు, దీపం పథకం కింద ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, పేదలకు మూడు పూటలా కడుపునింపే అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, త్వరలో రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి ఏటా రూ20,000 ఇచ్చే పెట్టుబడి సాయంలో తొలివిడతగా 7000 రూపాయలు రైతు ఖాతాల్లో జమ, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సౌకర్యాలను ప్రభుత్వం అమలు చేయనున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికి తిరిగి కరపత్రాలు ద్వారా ప్రజలకు వెల్లడించారు. కూటమి పార్టీల నాయకులు పుట్టపర్తి పట్టణ టిడిపి కన్వీనర్ బోయ రామాంజినేయులు, కౌన్సిలర్ లక్ష్మీ ,టీడీపీ నాయకులు అంబులెన్స్ రమేష్ ,ఉమాపతి, సుధాకర్, ముసళ్ల రాము, శ్రీరాములు, మాజీ కౌన్సిలర్ రాజప్ప, సింగిల్ విండో డైరెకర్ ఆంజనేయులు, రామకృష్ణా, మనోహర్ టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనపై ప్రజల్లో సంతృప్తి

**జమ్మలమడుగు టీడీపీ ఇన్చార్జి భూపేష్ వెల్లడి**



జమ్మలమడుగు, (చైతన్యరథం): మున్సిపాలిటీ పరిధిలోని నాగలకట్ట 5,6 వార్డులలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డిపాల్గొరన్నారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ వెళ్లిన ప్రతి ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ పడిందని ప్రతి మహిళా సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలాగ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# టీడీపీలోకి భారీగా వైసీపీ శ్రేణుల చేరిక

**కండువాలు కప్పి ఆహ్వానించిన రెడ్డెప్పగారి దంపతులు**

కడప, (చైతన్యరథం): కడప నగరంలోని 2వ డివిజన్‌లో వైసీపీ నుండి టీడీపీ పార్టీలోకి చేరుతున్న సందర్భంగా కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవి రెడ్డి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, టీడీప్టీ కండువా కప్పి నాయకులను, కార్యకర్తలను ఆహ్వానించారు. రెండో డివిజన్ కార్పొరేటర్ సుబ్బారెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో దేవుని కడప ఆడవాల మునిస్వామి వారి అనుచరులు, రామకృష్ణ, వైయస్సార్ కాలనీకి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ అబ్దుల్ షుకూర్ వారి అనుచరులు, వాసు సుబ్బరాయుడు, ఉక్కాయపల్లెకు చెందిన నాగరాజు వారి అనుచరులు, చలమారెడ్డిపల్లెకు చెందిన కృష్ణారెడ, సుబ్బారెడ్డి వారి మిత్రులు వందలాది మంది ఈ కార్యక్రమంలో పాల్గొని టీడీపీ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలకు స్వాగతం పలుకుతూ, టీడీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఒక సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకొని, ప్రతి వర్గానికీ మేలు చేసే సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, అభివృద్ధికి నడుస్తున్నదని వారు పేర్కొన్నారు. ప్రజల అభీష్టాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్న టీడీపీ ప్రభుత్వం%ొ% యువతకు అవకాశాలు, మహిళలకు ఆత్మవిశ్వాసం, రైతులకు భరోసా, ఉద్యోగార్థులకు నూతన ఆశ కలిగించే మార్గంలో ముందుకు సాగుతుందన్నారు.



**రాప్తాడు నియోజకవర్గం, ఆత్మకూరు మండలానికి చెందిన బూత్ కన్వీనర్లు, కేఎస్ఎస్ ఇన్చార్జిలు, ఇతర ముఖ్య నాయకులతో అనంతపురం క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించిన పరిటాల శ్రీరామ్**

# అభివృద్ధి పథకాలకు శ్రీకారం

**శిలాఫలకాలను ఆవిష్కరించిన మంత్రి నారాయణ, పాల్గొన్న ఎమ్మెల్యే తదితరులు**

అనంతపురం, (చైతన్యరథం): నగరంలోని గుత్తి రోడ్‌లో డంపింగ్ యార్డ్ వద్ద ప్రాసెసింగ్ యూనిట్ (రూ.12.217 కోట్లతో అనంతపురము క్లస్టర్‌లో సున్నా అవశేషాలతో బయో-రెమిడియేషన్‌బయో మైనింగ్ ద్వారా వారసత్వ వ్యర్థ భూముల పునరుద్ధరణ)ను అనంతపురం నగరపాలక సంస్థలో రూ. 1 కోటి 70 లక్షల సాధారణ నిధులతో రోడ్డు కాలువల నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించిన రాష్ట్ర మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డా.పి.నారాయణ స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌తో కలసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, అహుడా చైర్మన్ టీసీ వరుణ్, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రామ్మోహన్ రెడ్డి, ఈఈ ఆదినారాయణ, మున్సిపల్ ఎస్ఈ రాజశేఖర్, ఈఈ షాకిర్, పలువురు కార్పొరేటర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# చైనాతో చర్చల్లో మూడో పక్షంతో పనిలేదు

## - కేంద్రమంత్రి జైశంకర్ స్పష్టీకరణ



భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఇటీవల చైనా పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆ దేశ విదేశాంగ మంత్రి వాంగ్ యీతో ఆయన భేటీ అయి ఇరుదేశాలకు సంబంధించిన విషయాల్లో తృతీయ పక్షం (పాక్‌ను ఉద్దేశిస్తూ) జోక్యం చేసుకోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు. గత ఏడాది అక్టోబరులో చైనాతో జరిగిన ఒప్పందం ప్రకారం డెస్పాంగ్, డెవమ్ చోక్‌లో భారత బలగాల పెట్రోలింగ్ పునరుద్ధరణపై జైశంకర్ సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు స్థిరమైన సరిహద్దు కీలకమని ఈ సందర్భంగా జై శంకర్ తెలిపారు. గల్వాన్ ఘర్షణ జరిగి ఐదేళ్ళు గడిచిన నేపథ్యంలో ఇరుదేశాల సైన్యం మధ్య ఉద్రిక్తతలను తగ్గించడంపై ప్రస్తుతం దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా చైనా పొలిట్‌బ్యూరో సభ్యుడు వాంగ్ ఇరుదేశాల మధ్య వస్తువుల సరఫరాలు సాఫీగా జరగాలని, ఎగుమతులపై ఎలాంటి పరిమితులు విధించకూడదని తెలియజేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా జైశంకర్ చైనా వెళ్లగా టియాంజిన్ వేదికగా జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ను కూడా కలిశారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు చర్చించుకున్నట్లు సమాచారం. 2000లో గల్వాన్ ఘటనతో ఇరుదేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తిన తర్వాత భారత విదేశాంగశాఖ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే తొలిసారి. జూన్‌లో చైనాలోని క్వింగ్దావోలో షాంఘై సహకార సంస్థ సభ్యదేశాల రక్షణ మంత్రిత్వస్థాయి సదస్సుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరయిన సంగతి తెలిసిందే.

# ఎమ్మెల్యేలకు జాక్‌పాట్

## ఒక్కొక్కరికీ రూ. 50 కోట్లు విడుదల
## కర్ణాటక సీఎం, డీసీఎంల నిర్ణయం



కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక నిర్ణయం తీసుకున్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్ విడుదల చేసేందుకు ఆమోదం తెలిపారు. పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు. తమ నియోజవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు సరిపోవడం లేదని కర్ణాటక పార్టీ ఇంచార్జి రణదీప్ సూర్జేవాలా వద్ద ఇటీవల ఎమ్మెల్యేలు మొరపెట్టుకున్నారు. బెంగళూరులోని పార్టీ ఆఫీస్‌లో విడివిడిగా ఒక్కో ఎమ్మెల్యే ఆయనతో మాట్లాడారు. నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులు కుంటుపడుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని సూర్జేవాలా సీఎం, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. దీనిపై అంతర్గతంగా జరిగిన చర్చల అనంతరం... చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కేటాయింపుల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. దీంతో ప్రతి ఎమ్మెల్యే రూ.50 కోట్ల గ్రాంట్‌ను పొందనున్నారు.

ఇదిలా ఉంటే.. నిధుల విడుదలలో జాప్యంపై ఎమ్మెల్యేల్లో కొద్దికాలంగా తీవ్ర అసహనం నెలకొంది. ఈ విషయమై గత నెల కాగ్వాడ్ ఎమ్మెల్యే రాజు కగే, సొంత ప్రభుత్వంపై బహిరంగంగా అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడంలేదని, ఈ వైఫల్యంపై తాను నిరాశ చెందానని విమర్శలు చేశారు. అలాగే రాజీనామాకు సిద్ధపడ్డారు. ఈ క్రమంలోనే, తాజా నిర్ణయం వెలువడింది. ఇదిలా ఉంటే కొద్ది రోజులుగా కర్ణాటక రాజకీయాలు చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని ప్రచారం జరుగుతుండటం అగ్రనాయకులు వాటిని తోసిపుచ్చుతున్న పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మరోపక్క కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు కోసం ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంలు బేరసారాలు మొదలు పెట్టారని భాజపా ఆరోపిస్తోంది. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు వాళ్లిద్దరూ సిద్ధంగా ఉన్నారని విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే. చేసిన వాదనను తోసిపుచ్చుతూ ఈ విధంగా స్పందించింది.

# ఢిల్లీ బెంగళూరు స్కూళ్లకు బాంబు బెదిరింపులు

## అప్రమత్తమైన అధికారులు - ప్రహసనంగా వరుస సంఘటనలు



దేశ రాజధాని ఢిల్లీ, కర్ణాటకలోని బెంగళూరులో డజన్ల కొద్దీ స్కూళ్లకు శుక్రవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. తొలుత దేశ రాజధానిలోని 30 పాఠశాలలకు హెచ్చరికలు అందాయి. తొలుత రోహిణి సెక్టార్-3లోని అభినవ్ పబ్లిక్ స్కూల్ వీటిని గుర్తించినట్లు అధికారులు చెబుతున్నారు. ఆ తర్వాత పశ్చిమ్ విహార్లోని రిచ్మాండ్ గ్లోబల్ స్కూల్కు బెదిరింపులు అందాయి. దీనికి గత మూడు రోజుల్లో రెండుసార్లు ఇలాంటి హెచ్చరికలు వచ్చినట్లు ఫైర్ డిపార్ట్ మెంట్ అధికారులు పేర్కొన్నారు.

దిల్లీ పోలీసులకు కూడా ఓ బెదిరింపు లేఖ వచ్చింది. హలో.. నేను పలు స్కూళ్లలో బాంబులను అమర్చాను, వాటిని బయటకు కనిపించనీయకుండా జాగ్రత్తలు తీసుకొన్నా, ఒక్కర్ని కూడా వదిలి పెట్టను.. అందరినీ హతమారుస్తా టీవీలో వార్తలు చూసినప్పుడు మనస్ఫూర్తిగా నవ్వుకొంటాను. ఆ తర్వాత నా చేయి. గొంతు కోసుకొని ఆత్మహత్య చేసుకొంటాను" అంటూ పేర్కొన్నాడు. వారం రోజుల వ్యవధిలో ఢిల్లీ స్కూళ్లకు ఇలాంటి హెచ్చరికలు రావడం ఇది నాలుగోసారి.

కర్ణాటకలో కూడా..

బెంగళూరు నగరంలో కూడా శుక్రవారం ఉదయం పలు పాఠశాల్లో బాంబులు ఉన్నట్లు ఈమెయిల్స్ వచ్చాయి. దీంతో ఆయా ప్రాంతాలకు బాంబు డిస్పోజబుల్ స్క్వాడ్ బృందాలను. పంపించారు. వీటిల్లో చాలా వరకు రాజేశ్వరి నగర్, కెంగేరి ప్రాంతాల్లో ఉన్నాయి. ఇప్పటి వరకు గాలింపు బృందాలకు ఎటువంటి పేలుడు పదార్థాలు లభించలేదు. ఢిల్లీలో స్కూళ్లకు బాంబు బెదిరింపులు వచ్చిన కొన్ని గంటల్లోనే ఇక్కడ కూడా అటువంటివే రావడం గమనార్హం. ఇవన్నీ ఒకే ఐడీ నుంచి వచ్చాయి.

మూడ్రోజుల క్రితమే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌ను పేల్చేస్తామని కొందరు హెచ్చరించారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో బాంబు పేలుళ్లు సంభవిస్తాయని "కామ్రేడ్ పినరయి విజయన్" పేరుతో ఉన్న మెయిల్ ఐడీ నుంచి ఈ బెదిరింపు సందేశం వచ్చిందని పోలీసులు పేర్కొన్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న బాంబుస్క్వాడ్ బృందాలు భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఇప్పటివరకు ఎటువంటి అనుమానాస్పద వస్తువులు గుర్తించలేదని.. అవి నకిలీ బెదిరింపు అయి ఉండవచ్చని అధికారులు పేర్కొన్నారు. మరోవైపు అదేరోజు దేశ రాజధాని ఢిల్లీలో, దిల్లీ యూనివర్శిటీకి చెందిన సెయింట్ స్టీఫెన్స్ కాలేజ్‌కు, సెయింట్ థామస్ స్కూల్‌కు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చినట్లు అగ్నిమాపక అధికారులు వెల్లడించారు. ముందుజాగ్రత్త చర్యగా విద్యార్థులను ఖాళీ చేయించింది. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు గాలింపు చేపట్టాయి.

# ఢిల్లీ పోలీసులకు విషమ పరీక్ష

## మిస్టరీగా బిడ్డ సహా రష్యన్ మహిళ ఆచూకీ
## సుప్రీం ఆదేశాలతో అంతటా అప్రమత్తం

బిడ్డతో పాటు భారత్‌లో ఉంటున్న ఓ రష్యన్ మహిళ ఆచూకీ నాటకీయ పరిణామల మధ్య లభించడం లేదు. ఈ వ్యవహారంపై శుక్రవారం సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఆమె దేశం దాటి వెళ్లకుండా కేంద్రం ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ చేసింది. దీనిపై మరోసారి విచారించిన సర్వోన్నత న్యాయస్థానం ఆమెకు రష్యన్ రాయబార కార్యాలయ అధికారులతో సంబంధం ఉందా? దేశం విడిచి వెళ్ళేందుకు వాళ్ళు ఏమైనా చేశారా? అన్న కోణంలో దర్యాప్తు చేయాలని భారత విదేశాంగశాఖతో పాటు పోలీసులను ఆదేశించింది. అయితే రష్యన్ మహిళ చట్టపరమైన మార్గాల్లో వెళ్లలేదని ఈ సందర్భంగా న్యాయస్థానానికి ఢిల్లీ పోలీసులు తెలియజేశారు. "తల్లీబిడ్డపై లుకౌట్ నోటీసులు జారీ చేశాం. దీంతోపాటు దేశవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లకూ హ్యూ అండ్ క్రై నోటీసులు కూడా పంపించాం, అంతర్జాతీయ విమానాశ్రయాలు పోర్టుల నుండి వచ్చిన సమాచారం ప్రకారం.. చట్టపరమైన మార్గాల్లో బిడ్డతో కలిసి ఆమె దేశం విడిచి వెళ్లలేదని చెప్పగలమని తెలిపారు. స్థానిడంగా ఎక్కడికైనా వెళ్లి ఉండవచ్చని వారి ఆచూకీ తెలుసుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. ఇదాలవుండగా ఆమె చాలా పొదుపుగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఆమె బ్యాంకు ఖాతాలో కేవలం రూ.160లు మాత్రమే ఉన్నాయని చివరిసారిగా ఖాతా నుండి రూ.350 విత్‌డ్రా చేసిందని ఢిల్లీ పోలీసుల తరపున వాదనలు వినిపించిన జ్యుడిషియల్ సోలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి సుప్రీం ధర్మాసనానికి వెల్లడించారు. దర్యాప్తునకు రష్యన్ ఎంబసీ సహకరిస్తోందని, మహిళ వచ్చి, తర్వాత గంటలోనే వెళ్లిపోయినట్లు తెలిసిందని అన్నారు. మరోవైపు తనకుమార్తె జాడ తెలియడం లేదని, ఫోన్లోనూ సంప్రదించలేక పోతున్నానని పేర్కొంటూ రష్యాలో ఉన్న ఆమె తల్లి నుంచి ఫోన్ వచ్చిందని రష్యన్ ఎంబసీ భారత ప్రభుత్వానికి తెలిపింది.

తన కొంట్లో రూ.160లు మాత్రమే ఉండటంతో ఆమె ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు అనిపిస్తోంది. అమెకు భర్త డబ్బులు అవ్వడం లేదు, కోర్టు కూడా ఎలాంటి సాయం చేయలేదు, మరి బిడ్డతో ఆమె ఎలా జీవిస్తోంది!" అని సుప్రీం ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. నేపథ్యంలో వారి ఆచూకీ కోసం అన్ని స్టేషన్‌లలో వెతకాలని, దేశ రాజధాని నుంచి వేరే చోటుకి వెళ్లిందా అనే విషయాన్ని కనుగొనాలని అధికారులను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమాల్యా జ్వాల ధర్మాసనం ఆదేశించింది.

తన నుంచి విడిపోయిన రష్యన్ మహిళ వద్ద ఉన్న తన కన్నబిడ్డ సంరక్షణ కోసం భారత్‌కు చెందిన తండ్రి పోరాడుతున్నాడు. సుప్రీం కోర్టు గతంలో జారీ చేసిన ఇదేశాలను ఆమె పట్టించుకోలేదని ఇటీవల న్యాయస్థానం దృష్టికి తెచ్చాడు. ఈ నెల 7వ తేదీ నుండి బిడ్డతోపాటు ఆమె ఆచూకీ తెలియడం లేదని, ఆమెను కోర్టు పరిధి నుంచి తప్పించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించాడు. ఈ నెల 4వ తేదీన రష్యన్ ఎంబసీ కార్యాలయంలో వెనుక ద్వారం నుంచి దౌత్యాధికారి ఆమెను తీసుకువెళ్లినట్లు తెలుస్తోందన్నారు. వీటిని తీవ్రంగా పరిగణించిన సుప్రీం ధర్మాసనం. తల్లీ బిడ్డల ఆచూకీ వెంటనే కనుక్కోవాలని ఢిల్లీ పోలీసులను ఆదేశించింది. ఈ మేరకు ఆమె పాస్‌పోర్టును స్వాధీనం చేసుకొని దేశు లోని అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాలు, ఓడ రేవులను అప్రమత్తం చేయాలని స్పష్టం చేసింది.

# మహారాష్ట్రలో ఈశ్వర్‌పూర్‌గా ఇస్లాంపూర్ పేరు మార్పు

## క్యాబినెట్‌లో నిర్ణయం.. అసెంబ్లీలో ప్రకటన




మహారాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. సంగ్లీ జిల్లాలోని ఇస్లాంపూర్ పేరును ఈశ్వర్‌పూర్‌గా మార్పు చేసినట్లు ప్రకటించింది. ఈ మేరకు క్యాబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి ఛగన్ భుజ్బల్ శుక్రవారం అసెంబ్లీలో ప్రకటించారు. రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఆమోదం కోసం కేంద్రానికి పంపనున్నట్లు చెప్పారు. మహారాష్ట్రలో ఇప్పటికే ఔరంగాబాద్‌ను ఛత్రపతి శంభాజీనగర్, ఉస్మానాబాద్‌ను ధారాశివ్‌గా మారుస్తూ గత ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా, కేంద్రం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఇస్లాంపూర్ పేరును ఈశ్వర్‌పూర్‌గా మార్చాలన్న డిమాండ్ ఎప్పట్నుంచో పెండింగ్‌లో ఉండగా, తాజాగా హిందుత్వ సంస్థ శివ ప్రతిష్ఠాన్ మరోసారి ఈ అంశంపై కలెక్టరేట్లో విజ్ఞాపన పత్రం అందజేసింది. ఈ నేపథ్యంలోనే మహారాష్ట్రలో సీఎం దేవేంద్ర ఫడణవీస్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం పేరు మార్పునకు ఆమోదం తెలిపింది. ఇస్లాంపూర్ పేరు మార్చాలన్న డిమాండ్ 1986 నుంచి పెండింగ్‌లో ఉందని శివసేన నేత ఒకరు తెలిపారు.

## జాతీయ భద్రత దృష్ట్యానే

# భారత వాహనాలపై పన్నులు

**- ట్రంప్ చర్యలు రక్షణాత్మక వైఖరి కాదన్న అమెరికా**



తాము భారత్ ఆటోమొబైల్, విడిభాగాలపై విధిస్తున్న పన్నులు ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనల ప్రకారం రక్షణాత్మక వైఖరి కిందకు రావని అమెరికా తేల్చిచెప్పింది. తమ దేశ జాతీయ భద్రతను దృష్టిలో పెట్టుకొని మాత్రమే వాటిని విధించినట్టు పేర్కొంది. వీటిపై భారత్ ఎటువంటి ప్రతీకార సుంకాలు విధించడానికి అవకాశం లేదని వెల్లడించింది. ఈమేరకు వాషింగ్టన్ డబ్ల్యుటీవోకు సమాచారం తెలియజేసింది. "ట్రంప్ తీసుకొన్న చర్యలు రక్షణాత్మక వైఖరి కాదు" అని వెల్లడించింది. ఈమేరకు గురువారం ప్రపంచ వాణిజ్య సంస్థకు వెల్లడించింది. అంతేకాదు.. డబ్ల్యుటీవో అగ్రిమెంట్ ఆన్ సేఫ్ గార్డ్స్ కింద చేపట్టాల్సిన చర్యలను భారత్ పాటించడం లేదని ఆరోపించింది. అమెరికా సెక్షన్ 232 టారిఫ్‌లను చర్చించదని ఎందుకంటే తాము వీటిని రక్షణాత్మక చర్యలుగా చూడటం లేదని వెల్లడించింది.

మరోవైపు భారత్ మాత్రం తమకు టారిఫ్లు విధించే హక్కు ఉందని తేల్చిచెప్పింది. దీంతోపాటు అమెరికా విధించిన అదనపు పన్నులవల్ల దేశీయ ఆటోమొబైల్, విడిభాగాల పరిశ్రమకు హాని జరుగుతోందని పేర్కొంది. ఇక న్యూఢిల్లీ కూడా కొన్ని రాయితీలపై సస్పెన్షన్ ప్రతిపాదనలను సిద్ధం చేసింది. కానీ, అవి ఏంటో బహిర్గతం చేయలేదు. 2019లో కూడా అమెరికాకు చెందిన 28 ఉత్పత్తులపై భారత్ ప్రతీకార సుంకాలు విధించింది. వీటిల్లో బాదం, యాపిల్స్, కెమికల్స్ ఉన్నాయి. ట్రంప్‌నకు మద్దతుదారులుగా ఉన్న రైతులపై వీటి ప్రభావం పడేలా భారత్ చూసుకొంది. ఇక నెల మొదట్లో భారత్ ప్రతీకార సుంకాలను ప్రతిపాదించింది. అయితే జులై 10న దీనిని మరోసారి రివైజ్ చేసింది. ఈసారి భారత్ స్టీల్, అల్యూమినియం దిగుమతిపై అమెరికా ప్రతిపాదించిన పన్నులను కూడా పరిగణనలోకి తీసుకొంది. అమెరికా తొలుత అల్యూమినియం, స్టీల్, డెరివేటివ్ ఆర్టికల్స్‌పై 25శాతం పన్ను విధించిన విషయం తెలిసిందే. దీనిని జూన్ 3న 50శాతానికి చేర్చింది.

# విష కుట్ర ఉక్రెయిన్ పనేనా?

***- రష్యను సేనను వణికిస్తున్న నీళ్ల బాటిళ్లు!***



రష్యన్ సైనికులపై ఉక్రెయిన్ విష ప్రయోగానికి పాల్పడుతుందా? నీళ్లు తాగడానికి కూడా రష్యన్ సేనలు గుబులుపడుతున్నాయా? ఇటీవలి సంఘటన ఈ ప్రశ్నలకు తావిస్తోంది. ఉక్రెయిన్‌పై సుదీర్ఘకాలంగా పోరు సాగిస్తున్న రష్యన్ సైనికులకు కొత్త గుబులు పట్టుకుంది. ఇటీవల ఫ్రంట్ లైన్‌లో ఉన్న నలుగురు సైనికులు తోటి సిబ్బంది కళ్లముందే కుప్పకూలి ప్రాణాలు కోల్పోయారు. విషం కలిపిన నీళ్లను తాగడంవల్లే వారు మృతి చెందినట్టు తెలిసింది. ఇదే నీళ్లు తాగిన చాలామంది సిబ్బంది ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. రష్యా ఆక్రమిత దొనెట్స్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. 'అవర్ వాటర్' పేరుతో ఉన్న ఈ నీళ్ల బాటిళ్లు మానవతా సాయంకింద ఈ ప్రాంతానికి వచ్చినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. క్రిమియాలోని సిమఫెరోపోల్ నుంచి వీటిని పంపించినట్లు గుర్తించారు. ఈ బాటిళ్లను ఎవరు పంపారు? ఫ్రంట్‌లైన్ జవాన్ల చేతికి ఎలావచ్చాయి? వాటిలో ఎవరు విషం కలిపారన్న కోణంలో దర్యాప్తు జరుపుతున్నట్టు క్రెమ్లిన్ వర్గాలు వెల్లడించాయి. ఈ కుట్ర వెనుక ఉక్రెయిన్ హస్తం ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సిబ్బంది ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయడం, సరకుల రవాణాకు అంతరాయం కలిగించాలనే ఉద్దేశంతోనే ఈ కోవర్ట్ ఆపరేషన్‌కు పాల్పడ్డారని రష్యన్ మిలిటరీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలను ఉక్రెయిన్ వర్గాలు ఖండిస్తున్నాయి. సైనికుల డ్రగ్స్ వినియోగాన్ని దాచిపెట్టేందుకే మాస్కో ఈ అసత్య ప్రచారం చేస్తోందని మండిపడ్డాయి.

***ఉక్రెయిన్‌పై భారీ దాడులు***

ఇదిలా ఉండగా.. ఉక్రెయిన్‌పై రష్యా దాడుల తీవ్రతను మరింత పెంచింది. శుక్రవారం 500 కేజీల భారీ గ్లైడ్ బాంబును ప్రయోగించింది. ఈ ఘటనలో ఇద్దరు పౌరులు మృతిచెందగా.. కనీసం 25మంది గాయపడ్డారు. 50 దుకాణాలు, 13 నివాస భవనాలు ధ్వంసమయ్యాయి. అంతకుముందు గురువారం మాస్కోను లక్ష్యంగా చేసుకుని కీవ్ 100కి పైగా డ్రోన్లను ప్రయోగించింది. వీటిని సమర్థంగా కూల్చేసినట్టు రష్యా వెల్లడించింది.

## కొత్త బాధ్యతలలోకి స్విలిడెంకో

***- ఉక్రెయిన్ ప్రధానిగా ఖరారైన పేరు***



ఉక్రెయిన్ ప్రధానమంత్రిగా డెనిస్ ష్మిహాల్ స్థానంలో యూలియా స్విలిడెంకో పేరు ఖరారైంది. దేశ ఉప ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా ఉన్న ఆమెను పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రధానిగా నియమించనున్నట్టు అధ్యక్షుడు జెలెన్ స్కీ నాలుగురోజుల క్రితమే ప్రకటించారు. 2022లో రష్యా పూర్తిస్థాయి యుద్ధాన్ని ప్రారంభించాక ప్రభుత్వాధినేతను మార్చడం ఇదే తొలిసారి. గతంలో అమెరికాతో ఖనిజ ఒప్పందం కుదుర్చుకునే విషయంలో ఆమె మధ్యవర్తిగా వ్యవహరించారు. అగ్రరాజ్యంతోపాటు పాశ్చాత్య దేశాలతో దౌత్యంలో ఆమెకు అనుభవం ఉంది. ఇప్పుడు అమెరికా నుంచి మరిన్ని ఆయుధాలు పొందేందుకు ఉక్రెయిన్ ప్రయత్నిస్తున్నవేళ డెనిస్ నియామకం ఖరారైంది. సుదీర్ఘ యుద్ధం కారణంగా నిరుత్సాహంగా ఉన్న ప్రభుత్వ యంత్రాంగంలో కొత్తశక్తిని నింపేందుకు జెలెన్స్కీ తన మంత్రివర్గంలో మార్పులు చేశారని సంబంధిత వర్గాలు తెలిపాయి. కొత్త మంత్రివర్గం దేశీయ ఆయుధ ఉత్పత్తిని మరింత వేగవంతం చేసే దిశగా పనిచేయనుంది. దేశానికి అవసరమైన ఆయుధాల్లో సగభాగాన్ని దేశీయంగా ఉత్పత్తి చేసుకునే స్థాయికి మరో ఆరు నెలల్లో చేరుతామని జెలెన్ స్కీ అంటున్నారు.


**స్విట్జర్లాండు వెళ్లాల్సినవి ఉక్రెయినకు..**

తాము అమెరికా నుంచి కొనుగోలు చేయదలచుకున్న పేట్రియాట్ గగనతల రక్షణ వ్యవస్థల్ని ఉక్రెయినకు మళ్లించాలని అగ్రరాజ్యం నిర్ణయం తీసుకున్నట్టు స్విట్జర్లాండ్ తెలిపింది. నిజానికి 2027, 2028లలో ఇవి తమకు రావాల్సి ఉన్నాయని వెల్లడించింది. తాజా దాడుల్లో ఉక్రెయిన్‌కు చెందిన 122 డ్రోన్లను రష్యా కూల్చివేసింది. 64 డ్రోన్లను ఉక్రెయిన్‌పైకి రష్యా పంపింది. సైనికులు సహా వెయ్యిమంది మృతదేహాలను ఉక్రెయిన్‌కు రష్యా పంపింది. ఉక్రెయిన్ కూడా రష్యాకు 19 మృతదేహాలు పంపించింది.

## కంతలు పూడ్చుకుంటున్న పాక్

**ఇంకా అందుబాటులోకి రాని రహీమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్**

**ఆపరేషన్ సిందూర్‌తో భారత్ గట్టి సమాధానం...**



పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్‌తో భారత్ గట్టి సమాధానమిచ్చిన సంగతి తెలిసిందే. ఆ దెబ్బకు పాకిస్థాన్ ఇప్పటికీ రిపేర్లు చేసుకుంటూనే ఉంది. ఆపరేషన్ జరిగి రెండు నెలలు దాటినా.. రహీమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్ వద్ద ఉన్న ఒకే ఒక్క రన్వే ఇప్పటికీ అందుబాటులోకి రాలేదు. దాని మూసివేతను మూడోసారి పొడిగించింది. ఆగస్టు 5వరకు రన్వే మూసివేసి ఉంటుందని పాకిస్థాన్ తాజాగా నోటమ్ విడుదల చేసింది. విమానయాన కార్యకలాపాలు అందుబాటులో ఉండవని పేర్కొంది. అయితే ఆ మూసివేతకు కారణాలు మాత్రం వెల్లడించలేదు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా మే10న భారత్ దాడి చేసిన నేపథ్యంలో తొలి నోటమ్ జారీ అయింది. దాంతో పంజాబ్ ప్రావిన్స్‌లో ఉన్న ఈ వ్యూహాత్మక ఎయిర్బేస్ ఒక వారంపాటు అందుబాటులో ఉండదని చెప్పింది. ఆ తర్వాత గత నెల నాలుగున రెండో నోటమ్ జారీ చేసింది. ఆ మూసివేతను జులై 4 వరకు పొడిగించింది. తాజాగా దానిని ఆగస్టు 5కు పెంచింది. భారత్ దాడులతో ఆ ఎయిర్‌బేస్ రన్‌వేపై పెద్ద గొయ్యి ఏర్పడినట్లు కొన్ని మీడియా చిత్రాలను బట్టి తెలుస్తోంది. దగ్గర్లోని ఒక భవనం కూడా ధ్వంసమైంది. ఈ స్థావరంలో షేక్ జాయెద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కూడా ఉంటుంది. దాంతో దీనిని పాక్ రెండు విధాలుగా ఉపయోగించుకుంటోంది. ఈ ఎయిర్‌బేస్‌తో పాటు మరో 10 మిలిటరీ సైట్లను కూడా భారత్ టార్గెట్ చేసింది. ఆ తర్వాతే పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఎయిర్‌బేస్ గురించి మన ప్రధాని మోదీ కూడా ప్రస్తావించిన సంగతి తెలిసిందే. పాక్‌లోని రహీమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్ ఐసీయూలో ఉందని రాజస్థాన్‌లోని ఓ సభలో వ్యంగ్యాస్త్రాలు విసిరారు.

## పీవోకేలోకి మసూద్?

**- కదలికలను గుర్తించిన ఇంటెలిజెన్స్ వర్గాలు**



పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ చీఫ్ మసూద్ అజార్ కదలికలను ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. అతడి అడ్డా అయిన బహవల్పూర్ నుంచి వెయ్యి కిలోమీటర్ల దూరంలోని గిల్గిత్ బల్టిస్థాన్ ప్రాంతంలో ఉన్నట్టు తెలుస్తోంది. కొన్నాళ్ల కిందటే స్కర్దూలోని సద్‌పర రోడ్ ప్రాంతంలో అతడిని గుర్తించారు. ఆ ప్రదేశంలో రెండు మసీదులతోపాటు.. మదర్సాలు, చాలా ప్రైవేటు, ప్రభుత్వ అతిథి గృహాలున్నాయి. బాహ్య ప్రపంచంనుంచి దూరంగా ఉండాలంటే.. జైషే చీఫ్‌నకు పీవోకేకు మించిన ప్రదేశం లేదు. సహజసిద్ధమైన పార్కులు, సరస్సులతో ప్రశాంతంగా ఉంటుంది. ఇటీవల పాక్ పీపుల్స్ పార్టీ అధినేత బిలావల్ భుట్టో జర్దారీ మాట్లాడుతూ మసూద్ అఫ్గానిస్థాన్‌లో ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. అవసరమైతే అతడిని భారత్‌కు అప్పగించేందుకు పాక్ సిద్ధంగా ఉందన్నారు. అల్జీరా న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ జైషే మహమ్మద్ సంస్థ నేత మసూద్ అజార్ తమ దేశంలో లేడని, ఒకవేళ ఉన్నట్టు భారత్ కచ్చితమైన సాక్ష్యాలు సమర్పిస్తే అతణ్ని అరెస్టు చేస్తామని పేర్కొన్నారు. లష్కరే తయ్యిబా అధిపతి హఫీజ్ సయీద్, జైషే మహమ్మద్ (జేఎం) చీఫ్ మసూద్ అజార్లను భారత్‌కు అప్పగించడం గురించి అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ.. "హఫీజ్ సయీద్ పాకిస్థాన్‌లో స్వేచ్ఛగా తిరుగుతున్నాడంటూ వస్తున్న వార్తలు అవాస్తవం. అతను కస్టడీలోనే ఉన్నాడు. మసూద్ అజార్ ఎక్కడున్నాడో మాకు తెలియదు. అఫ్గానిస్థాన్‌లో ఉన్నాడేమో. ఒకవేళ అతడు పాక్ గడ్డపైనే ఉన్నట్టు భారత ప్రభుత్వం మాకు కచ్చితమైన సమాచారం ఇస్తే అతడిని అప్పగించడానికి ఎటువంటి అభ్యంతరం లేదు" అని భుట్టో పేర్కొన్నారు.

జైషే సంస్థ ఆన్‌లైన్ ఖాతాలు ఇంటెలిజెన్స్ వర్గాలను తప్పుదోవ పట్టించేలా పలు పోస్టులు చేస్తున్నాయి. ఈ క్రమంలో పాత ఆడియోక్లిప్‌ను రీసైకిల్ చేసి ఆన్‌లైన్‌లో పబ్లిష్ చేయడంవంటి వాటికి పాల్పడుతున్నాయి. అయినా నిఘా వర్గాలు మాత్రం జాగ్రత్తగా అతడి కదలికలపై దృష్టి సారించాయి. భారత్‌లో పలు ఉగ్రదాడుల వెనుక మసూద్ హస్తం ఉంది. 2016లో పఠాన్ కోట్ ఎయిర్ బేస్, 2019 పుల్వామా దాడికి జైషే పాల్పడింది.

## ఒమన్‌లో కొత్త వర్క్ రూల్స్!

***-నిపుణులకు సర్టిఫికేషన్ తప్పనిసరి చేసిన వైనం***



గల్ఫ్ దేశమైన ఒమన్ వర్క్ రూల్స్‌లో భారీ మార్పులు తీసుకొచ్చారు. ఈ ఏడాది ఆగస్టు 1నుంచి కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. ముఖ్యంగా కొన్ని రంగాల ప్రొఫెషనల్స్ కచ్చితంగా సర్టిఫికేషన్ చేయించుకోవాలి. ఇంజినీర్లు కచ్చితంగా ఒమన్ సొసైటీ ఆఫ్ ఇంజినీర్స్ క్లాసిఫికేషన్ సర్టిఫికెట్‌ను. సెక్టార్ స్కిల్ యూనిట్ ఆమోదంతో పొందాలి. వర్క్ పర్మిట్ పునరుద్ధరించుకోవడానికి ముందే దీనిని తీసుకోవాలి. ఇక సెప్టెంబర్ 1నుంచి 20 రకాల అకౌంటింగ్, ఫైనాన్షియల్ విభాగాల్లో పనిచేసేవారు కచ్చితంగా ఇలాంటి ధ్రువీకరణే తీసుకోవాల్సి ఉంటుంది. వీటిల్లో అకౌంట్స్ టెక్నీషియన్స్, అసిస్టెంట్ ఎక్స్‌టర్నల్ ఆడిటర్, అసిస్టెంట్ ఇంటర్నల్ ఆడిటర్, ఇంటర్నల్ ఆడిటర్, ఎక్స్‌టర్నల్ ఆడిటర్, కాస్ట్ అకౌంటెంట్, క్రెడిట్ అనలిస్ట్, ఫైనాన్షియల్ అనలిస్ట్, అకౌంట్స్ మేనేజర్, ట్యాక్స్ మేనేజర్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్, ఎక్స్‌టర్నల్ ఆడిట్ మేనేజర్, ఇంటర్నల్ ఆడిట్ మేనేజర్, సీనియర్ ఇంటర్నల్ ఆడిట్ మేనేజర్, హెడ్ ఆఫ్ ఇంటర్నల్ ఆడిట్ మేనేజర్, ఎక్స్‌టర్నల్ ఆడిట్ పార్టనర్, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ పోస్టులున్నాయి. దీంతోపాటు యజమానులు, విదేశీ ఉద్యోగులు వర్క్ పర్మిట్ కోసం ఈపోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. సరైన క్రెడెన్షియల్స్ లేనివారికి వర్క్ పర్మిట్ జారీ లేదా పునరుద్ధరణ జరగదు.

గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్లోని దేశాల్లో పనిచేసే వారిలో నైపుణ్యాలను పెంచడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకొన్నారు. ఇప్పటికే సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాల్లో ఇలాంటి చర్యలే అమలు చేస్తున్నారు.

ఇక ఒమన్.. ఇంజినీర్లు, అకౌంటెంట్ వృత్తి నిపుణులను సర్టిఫికేషన్‌తో లేబర్ మార్కెట్లో నైపుణ్యాలను మరింత పెంచుతోంది. ఇందుకోసం కచ్చితమైన డెడ్‌లైన్, డిజిటల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వంటి చర్యలు తీసుకుంటోంది. ఈ చర్యలతో యజమానులు కూడా దేశంలో నిరాటంకంగా తమ పనులు చేసుకోవడానికి అవకాశం లభిస్తుంది. వృత్తి నిపుణులు కూడా తమ ఉద్యోగాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సజావుగా పని చేసుకోవచ్చు.

# చావోరేవో.. గెలిస్తేనే నిలుస్తాం!

## నాలుగో టెస్ట్‌లో బుమ్రాను ఆడించాల్సిందేనంటున్న మాజీలు, అభిమానులు

లార్డ్స్ టెస్టులో భారత్ పరాజయం ఆటగాళ్లతో పాటు అభిమానులను కూడా తీవ్ర వేదనకు గురిచేసింది. ఎన్నడూ గెలవని బర్మింగ్‌హామ్‌లో విజయకేతనం ఎగురవేసి మంచి ఊపు మీదున్న టీమిండియా తరువాత జరిగిన లార్డ్స్ టెస్ట్‌లో చివరికంటా పోరాడి 22 పరుగుల తేడాతో ఓటమిపాలు కావటాన్ని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ ఓటమితో ఐదు టెస్టుల అండర్సన్–టెండూల్కర్ ట్రోఫీలో టీమిండియా 1–2తో వెనుకబడింది. సిరీస్‌లో తిరిగి పుంజుకోవాలంటే ఈ నెల 23 నుంచి ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో జరిగే నాలుగో టెస్ట్‌లో గెలుపొందడం టీమిండియాకు తప్పనిసరిగా మారింది. నాలుగో టెస్టు గెలిస్తేనే భారత్ ఆశలు సజీవంగా ఉంటాయి. గురువారం నుంచి గిల్ సేన తమ సన్నాహకాలను కూడా ఆరంభించింది. అయితే తమ ప్రధాన ఆయుధం పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాను ఈ మ్యాచ్‌లో బరిలోకి దించుతారా? లేదా? అనే సందేహం అందరిలో నెలకొంది. ఇంగ్లాండ్ సిరీస్‌లో లో రెండు మ్యాచ్‌లు ఆడితే.. రెండింట్లోనూ అయిదు వికెట్ల ప్రదర్శన చేశాడు. బుమ్రా ఈ సిరీస్‌లో మొదటి, మూడో టెస్టులో మాత్రమే ఆడాడు. ఈ రెండింట్లో కలిపి12 వికెట్లు తీశాడు. అయితే భారత అభిమానులు, మాజీలు మాత్రం బుమ్రాను ఆడించాల్సిందేనంటున్నారు.

వర్క్ మేనేజ్‌మెంట్‌టో భాగంగా కేవలం మూడు టెస్టులకు మాత్రమే బుమ్రా అందుబాటులో ఉంటాడని ఈ పర్యటనకు ముందే చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ స్పష్టం చేశాడు. దీంతో చివరిదైన ఐదో టెస్టులో మాత్రమే బుమ్రాను ఆడిస్తారంటూ కథనాలు వెలువడుతున్నాయి. కానీ తాజాగా జట్టు పరిస్థితిని గమనిస్తే ఇబ్బందికరంగా ఉంది. లార్డ్స్ ఓటమి గిల్ సేనను తీవ్ర ఒత్తిడిలోకి నెట్టింది. ప్రస్తుతం 1–2తో వెనుకబడిన దశలో మాంచెస్టర్ టెస్టును కోల్పోతే సిరీస్ పోయినట్టే. మాంచెస్టర్లో టీమ్ ఇండియా గత రికార్డులు ఏమంత గొప్పగా లేవు. అక్కడ టీమ్ ఇండియా తొమ్మిది మ్యాచ్‌లు ఆడితే కనీసం ఒక్క దాంట్లోనూ గెలవలేదు. అయిదు మ్యాచ్‌లు మాత్రం డ్రాగా ముగిశాయి. భారత్ ఈ వేదికలో చివరిసారిగా 2014లో ఎంఎస్ ధోనీ సారథ్యంలో ఆడింది. ఆ మ్యాచ్‌లో టీమ్ ఇండియా 54 పరుగుల తేడాతో ఓడిపోయింది. పైగా లెఫ్టామ్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ నెట్ ప్రాక్టీస్‌లో గాయపడ్డాడు. అతడు బౌలింగ్ వేసే చేతికి ప్లాస్టర్‌తో కనిపించాడు.



టీమ్ ఇండియా ఒకవేళ లార్డ్స్ టెస్ట్ గెలిచి ఉంటే.. బుమ్రాకు మాంచెస్టర్ టెస్టో విశ్రాంతి ఇచ్చినా పెద్దగా ఇబ్బంది ఉండేది కాదు! కానీ ప్రస్తుత పరిస్థితుల్లో నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో కచ్చితంగా బుమ్రాను ఆడించాల్సిన పరిస్థితి! ఎందుకంటే ప్రస్తుతం టీమ్ ఇండియాలో పేస్ దళంలో బుమ్రానే సీనియర్ బౌలర్. అలాగే జీవం లేని, నిస్సారమైన పిచ్‌ల మీద కూడా వికెట్లు తీయగల సమర్థత అతడికి మాత్రమే సొంతం. ముఖ్యంగా తన విలక్షణమైన బౌలింగ్ శైలి, మెరుపువేగంతో సంధించే బంతులతో బ్యాటర్లపై.. పైచేయి సాధించడం బుమ్రా ప్రత్యేకత. నాలుగో టెస్ట్‌లో టీమిండియా ఓడిపోతే సిరీస్ కోల్పోతుంది. అందుకే భారత జట్టు తన పూర్తి శక్తి, సామర్థ్యాలతో బరిలోకి దిగి, చావోరేవో తేల్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరో పేసర్ మహ్మద్ సిరాజ్ కూడా వరుసగా మూడు మ్యాచ్‌లు ఆడాడు. నాలుగో మ్యాచ్‌లో ఏ మేరకు ప్రభావం చూపుతాడో చెప్పలేని పరిస్థితి. అందుకే ఈ టెస్టులో బుమ్రాను కచ్చితంగా ఆడించాలనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బుమ్రాకు విశ్రాంతినివ్వడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని విశ్లేషకులు భావిస్తున్నారు. అయినా మూడు, నాలుగో టెస్టుకు మధ్య ఎనిమిది రోజుల విశ్రాంతి బుమ్రాకు సరిపోతుందని మాజీ ఆటగాడు, కామెంటేటర్ దీప్‌దాస్ గుప్తా సూచించాడు. భారత మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే సైతం జసీత్ బుమ్రాను నాలుగో టెస్టులో ఆడించాలని టీమిండియా మేనేజ్‌మెంట్‌కు సూచించాడు. ఒకవేళ ఆడించకుంటే భారత జట్టుకు పరాజయం తప్పదని హెచ్చరించాడు కూడా.

**బుమ్రా అందుబాటులోనే..**

నాలుగో టెస్టుకు బుమ్రా అందుబాటులో ఉంటాడని భారత అసిస్టెంట్ కోచ్ టెన్ డష్కాటే తెలిపాడు. చివరి రెండు టెస్టుల్లో బుమ్రా ఏదో ఒక మ్యాచ్‌లో మాత్రమే ఆడతాడు. ఎందులో ఆడించాలనే విషయమై మాంచెస్టర్ టెస్టుకు ముందు ఓ నిర్ణయం తీసుకుంటామని డష్కాటే వివరించాడు. లార్డ్స్ టెస్టు ముగిశాక బుమ్రా నాలుగో మ్యాచ్‌లో ఆడే అంశంపై కెప్టెన్ గిల్ స్పష్టత నివ్వలేదు.

**ఫిట్ అయితే ఆడాలి!**

ఓ ఆటగాడు ఫిట్‌గా ఉన్నప్పుడు అన్ని మ్యాచ్‌లు ఆడాల్సిందేనని మాజీ కెప్టెన్ దిలీప్ వెంగ్‌సర్కార్ తేల్చాడు. తొలి టెస్టు తర్వాత ఎనిమిది రోజులపాటు సమయం లభించినా అతడిని రెండో టెస్టు ఆడించలేదని, ఇది ఏమాత్రం సరికాదని విమర్శించాడు. వ్యక్తిగత ఇష్టాఇష్టాలను బట్టి మ్యాచ్‌లను ఎంపిక చేసుకోవడమేమిటని సూటిగా ప్రశ్నించాడు. అటు మాజీల మాటయినా.. ఇటు అభిమానుల ఆరాటమైనా మాంచెస్టర్ మ్యాచ్‌లో బుమ్రా బరిలోకి దిగడమే.

**కరుణ్‌కు కష్టమే..**

ఎనిమిదేళ్ల తర్వాత టెస్టుల్లో పునరాగమనం చేసిన కరుణ్ నాయర్ తనకు లభించిన సువర్ణావకాశాన్ని పోగొట్టుకున్నాడు. మూడు టెస్టుల్లో కలిపి 131 పరుగులు మాత్రమే చేయగలిగాడు. జట్టు టాప్–4 బ్యాటర్లలో కనీసం అర్ధసెంచరీ కూడా చేయనిది కరుణ్ మాత్రమే. బ్యాటింగ్‌కు స్వర్గధామంగా నిలిచిన హెడింగ్లీ, ఎడ్జ్‌బాస్టన్‌లోనూ పేలవ ఆటతీరును కనబర్చాడు. దీంతో కరుణ్ స్థానంలో యువ ఆటగాడు సాయి సుదర్శన్‌ను ఆడించే చాన్సుంది. ఇంగ్లండ్ గడ్డపై అతడికి అవకాశం ఇస్తే జట్టుకు ప్రయోజకరంగా ఉంటుందనే అభిప్రాయం వినిపిస్తోంది.

# యశస్వి దూకుడు తగ్గించుకోవాలి



ఇంగ్లాండ్‌తో లార్డ్స్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా 22 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. ఈ మ్యాచ్‌లో భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్ బ్యాటింగ్ లో విఫలమయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో 13 పరుగులు చేసిన అతడు, రెండో ఇన్నింగ్స్‌లో డకౌట్‌గా వెనుదిరిగాడు. టీమిండియాకు మంచి ప్రారంభం ఇవ్వడంలో విఫలమయ్యాడు. ఈ నేపథ్యంలో యశస్వి జైస్వాల్ బ్యాటింగ్‌లో దూకుడును తగ్గించుకోవాలని టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ దిలీప్ వెంగ్ సర్కార్ సూచించాడు.

ముఖ్యంగా రెండో ఇన్నింగ్స్‌లో జైస్వాల్ ఏడు బంతులు ఎదుర్కొని డకౌట్‌గా వెనుదిరిగాడు. జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో అనవసరంగా పుల్ షాట్‌కు ప్రయత్నించి ఔటయ్యాడు. ఇలాంటి దూకుడైన షాట్ల విషయంలోనే నియంత్రణ పాటించాలని దిలీప్ వెంగ్ సర్కార్.. జైస్వాల్ కు సలహా ఇచ్చాడు. యశస్వి జైస్వాల్ అద్భుతమైన ఆటగాడు. కానీ అతడు బ్యాటింగ్‌లో అనవసరమైన దూకుడు స్వభావాన్ని తగ్గించుకోవాలి. ముఖ్యంగా టెస్ట్ క్రికెట్లో ప్రతి బంతినీ ఎంతో ఓపికగా ఆడాలి. ఏ చిన్న తప్పిదం చేసినా వికెట్ సమర్పించుకోవాల్సి ఉంటుంది. టెస్ట్ క్రికెట్లో నిలకడ చాలా ముఖ్యం. సుదీర్ఘ ఫార్మాట్లో అతడి నుంచి మరిన్ని అద్భుతమైన భారీ ఇన్నింగ్స్‌లు రావాలని ఆశిస్తున్నా అని దిలీప్ వెంగ్ సర్కార్ అన్నాడు. ఇంగ్లాండ్ సిరీస్‌లో లీడ్స్‌లో అద్భుతమైన సెంచరీ (101) చేసిన జైశ్వాల్ బర్మింగ్హామ్ టెస్ట్‌లోనూ 87 పరుగుల స్కోర్ చేశాడు. ఇప్పటివరకు అతడు ఈ సిరీస్‌లో మూడు టెస్ట్ మ్యాచుల్లో 38.83 యావరేజ్‌తో 233 పరుగులు సాధించాడు. ఇందులో ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ ఉన్నాయి.

# మహిళల వన్డే ప్రపంచకప్‌నకు సరైన దారిలోనే..



మహిళల వన్డే ప్రపంచకప్ సన్నాహాల విషయంలో తాము సరైన దారిలోనే వెళుతున్నామని భారత ఆల్ రౌండర్ దీప్తిశర్మ తెలిపింది. ప్రస్తుతం తమ దృష్టంతా ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌పైనే ఉందని దీప్తి చెప్పింది. బుధవారం జరిగిన తొలి వన్డేలో భారత్ 4 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్‌పై విజయం సాధించి 3 మ్యాచ్‌ల సిరీస్‌లో 1–0 ఆధిక్యం సంపాదించింది. సోఫియా డంక్లీ (83), అలైస్ రిచర్డ్స్ (53) రాణించడంతో తొలుత ఇంగ్లాండ్ 6 వికెట్లకు 258 పరుగులు రాబట్టింది. భారత్ 48.2 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' దీప్తి (62 నాటౌట్) జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది. ఈ సందర్భంగా దీప్తి మాట్లాడుతూ ప్రపంచకప్ సన్నాహాల విషయంలో మేం సరైన మార్గంలోనే ఉన్నాం. శ్రీలంకలో సత్తాచాటాం. ఇక్కడ కూడా బాగా ఆడుతున్నాం. కానీ ప్రపంచకప్ చాలా దూరంలో ఉంది. ఆ మెగా టోర్నీ గురించి ఇప్పుడే ఆలోచించట్లేదు. ప్రస్తుతం ఒక్కో మ్యాచ్‌పైనే దృష్టిసారిస్తున్నామని దీప్తి పేర్కొంది.

# డ్యూక్ బంతులను క్షుణ్ణంగా పరిశీలిస్తాం

**- ఫిర్యాదులపై స్పందించిన తయారీదారులు**




ఇంగ్లాండ్, భారత్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో ఉపయోగిస్తున్న డ్యూక్ బంతుల నాణ్యత విషయంలో వస్తున్న విమర్శలపై వాటి తయారీదారులు స్పందించారు. టెండూల్కర్–అండర్సన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్, టీమ్ ఇండియా మధ్య ఇప్పటి వరకు మూడు టెస్టులు జరిగాయి. ఈ మ్యాచ్‌లో డ్యూక్ బంతుల నాణ్యతపై ఇరు జట్ల ఆటగాళ్లు, మాజీలు సందేహాలు పలు లేవనెత్తారు. ఈ నేపథ్యంలో మూడు మ్యాచుల్లోనూ ఉపయోగించిన డ్యూక్ బంతులను పరిశీలిస్తామని తయారీదారులు తెలిపారు.

ఎడ్జ్‌బాస్టన్ టెస్టు మ్యాచ్ సందర్భంగా టీమిండియా కెప్టెన్ శుబ్‌మన్ గిల్ డ్యూక్ బంతుల నాణ్యత విషయంలో అసంతృప్తిని వ్యక్తం చేశాడు. ఈ బంతులు చాలా త్వరగా గట్టిదనాన్ని కోల్పోతున్నాయని ఆరోపించాడు. ఇది బ్యాటర్లకు అనుకూలంగా మారుతోందని విమర్శించాడు. బంతి త్వరగా ఆకారం మారిపోతే బౌలర్లకు చాలా కష్టం అవుతుంది. పిచ్ కంటే కూడా వేగంగా బంతి షేప్ ఔట్ అయితే బౌలర్లకు వికెట్లు తీయడం ఇబ్బందికరం. బంతి మెత్తబడితే పేసర్లకు ఎలాంటి సహకారం లభించదు. ఎందుకు ఇలా మారుతున్నాయో అర్థం కావడం లేదని గిల్ అన్నాడు. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ కూడా డ్యూక్ బంతుల మీద దాదాపు ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాడు. 'మేం ఎప్పుడైనా విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడ బంతుల విషయంలో సమస్య వచ్చేది. సాఫ్ట్‌గా తయారై ఆకారం మారిపోవడం చూసేవాళ్లం. ఇప్పుడు డ్యూక్ బంతుల విషయంలో ఇలా అవడం సరిగ్గా అనిపించడం లేదు. దీనిపై ఏదో ఒక పరిష్కారం కనుక్కోవాల్సిందేనని బెన్ స్టోక్స్ అన్నాడు. డ్యూక్ బంతుల్లో నాణ్యతాప్రమాణాలు తగ్గుతున్నాయని ఇంగ్లాండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ స్టువార్ట్ బ్రాడ్ కూడా అభిప్రాయం వ్యక్తం చేశాడు. తక్షణం దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని కోరాడు.

మొదట డ్యూక్ బంతుల తయారీ సంస్థ క్రికెటర్ల వాదనలతో విభేదించి.. కాస్త భిన్నంగా స్పందించింది. బంతి ఎప్పటికైనా చెడిపోతుంది.. ఇదేమీ రాయి కాదు. ఇలాంటి సమయంలో మ్యాచ్ అధికారులు కొత్త నిబంధనలు తీసుకొస్తే బాగుంటుందేమో ఆలోచన చేయాలి. రెండో కొత్త బంతిని 60 నుంచి 70 ఓవర్ల మధ్యే ఇచ్చేలా రూల్స్ మార్చుకోవచ్చు అని డ్యూక్ బంతులు తయారుచేసే బ్రిటిష్ క్రికెట్ బాల్స్ లిమిటెడ్ యజమాని దిలీప్ జగ్ జోడియా అన్నాడు.

కానీ మూడు టెస్ట్‌ల తరువాత అతడి స్వరంలో కాస్త మార్పు వచ్చింది. మేం ఆ మూడు మ్యాచుల్లో ఉపయోగించిన బంతులను పరిశీలిస్తాం. దానిపై మా తయారీ నిపుణులతో సమీక్షిస్తాం. బంతుల తయారీకి వాడే ముడిసరుకులపై కూడా సమీక్ష నిర్వహిస్తాం. ఆపై ఏమైనా మార్పులు చేయాల్సిన అవసరం ఉందని భావిస్తే.. మేం ఆ దిశగా చర్యలు తీసుకుంటామని జగ్ జోడియా అన్నారు.

టెస్టు క్రికెట్లో బంతిని ఎంచుకునే అవకాశం అతిథ్య దేశానికి ఉంటుంది. భారత్ ఎస్జీ బంతులను ఉపయోగిస్తుంది. ఆస్ట్రేలియా కూకబుర్రా బంతులను వాడుతుంది. అలాగే ఇంగ్లాండ్ డ్యూక్ బంతులు వినియోగిస్తుంది. ఈ బంతులు సీమ్ అనుకూల పరిస్థితుల్లో చక్కగా స్వింగ్ అవడానికి పెట్టింది పేరు. కానీ ప్రస్తుత ఇంగ్లాండ్ సిరీస్ లో మాత్రం డ్యూక్ బంతుల నాణ్యతపై సందేహాలు వెల్లువెత్తుతున్నాయి

చైతన్య రథం సినిమా
శనివారం 19 జూలై 2025 18

## సైమాకు డేట్ ఫిక్స్




దక్షిణాది సినిమాలు, అందులో ప్రతిభ కనబరిచిన వారికిచ్చే అవార్డులు 'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' (సైమా) 12 ఎడిషన్లు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ ఏడాది జరగనున్న 13వ 'సైమా' వేడుక తేదీలు ఖరారయ్యాయి. సెప్టెంబరు 5, 6 తేదీల్లో దుబాయ్ వేదికగా జరగనున్నాయి. నామినేషన్స్ జాబితాను త్వరలో విడుదల చేయనున్నారు. గత రెండేళ్లుగా దుబాయ్‌లోనే వేడుకలు జరిగాయి. 2012లో ఈ వేడుకలు మొదలయ్యాయి. కొవిడ్ కారణంగా 2020లో ఈవెంట్ నిర్వహించలేదు. అత్యధికంగా ఐదుసార్లు దుబాయ్ వేదికైంది. 9వ ఎడిషన్ హైదరాబాద్‌లో జరిగింది.

## సత్యలోకంలో విశ్వంభర కథ



'విశ్వంభర' చిత్ర కథను ఓపెన్ చేసేశాడు దర్శకుడు వశిష్ట. ఇప్పటి వరకూ తెలుగు సినిమా చూపించిన 14 భువనలోకాలు దాటి.. కథానాయకుడు సత్యలోకానికి చేరు కోవడమే ప్లాట్ పాయింట్‌గా చెప్పేసి.. సినిమాపై మరింతఆసక్తి రేకెత్తించాడు. "ఇతిహాసాల ప్రకారం మనకు 14 లోకాలు. పైన 7, కింద 7. ఇప్పటి వరకూ 14 లోకాలను ఎవరికి తోచిన విధంగా వాళ్లు చూపించారు. యమ లోకం.. స్వర్గలోకం.. పాతాళలోకం.. ఇలా. విశ్వంభరలో వీటన్నిటినీ దాటి పైకి వెళ్లా. బ్రహ్మదేవుడుండే సత్య లోకాన్ని చూపించా. మనం చెప్పుకునే 14లోకాలకు అదే బేస్. హీరో డైరెక్ట్‌గా ఆ లోకానికి ఎలా వెళ్లాడు? హీరోయిన్‌ను ఎలా తిరిగి తెచ్చుకుంటాడు?" అనేదే సినిమా కథఅంటున్నాడు వశిష్ట. వాస్తవ ప్రపంచాన్ని తలపించేలా సెట్స్ వేశామని గతంలోనే దర్శకుడు చెప్పాడు. దీంతో సినిమా విడుదల కోసం చిరంజీవి అభిమానులు ఆసక్తిగా ఎదు రుచూస్తున్నారు. ప్రపంచంలోనే టాప్ వీఎఫ్ఎక్స్ కంపెనీలు దీనికోసం పని చేశాయి. వీఎఫ్ఎక్స్ సాయంతో సరి కొత్త ప్రపంచాన్ని వెండితెరపై ఆవిష్క రించామని.. చిరంజీవిని ఇప్పటివరకూ చూడని పాత్రలో చూస్తారన్నారని చెప్పు న్నాడు దర్శకుడు. పాన్ ఇండియా స్థాయిలో రానున్న సినిమాలో చిరంజీవి సరసన త్రిష,ఆషికా నటించారు.నాగిని సీరియల్‌తో ఆకట్టుకున్న నటి మౌనీ రాయ్.. చిరుతో ప్రత్యేక పాటలో స్టెప్పు లేసింది.'ఖైదీ'లోని రగులుతోంది మొగ లిపొద.. పాటకు రీమేక్ అని చెప్పు న్నారు. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.

## తన పాట తనే రాసుకున్నాడు



హీరో రామ్ తనలోని రైటర్ని పరిచయం చేశాడు. తాను నటిస్తున్న 'ఆంధ్ర కింగ్ తాలూకా' సినిమాలో ఓ ప్రేమ గీతాన్ని రాశారు. ఆ సాంగ్ లిరికల్ వీడియో శుక్రవారం విడుదలైంది. మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ పాడిన పాటకు వివేక్, మెర్విన్ సంగీతం అందించారు. చిత్రంలో కన్నడ నటుడు ఉపేంద్రకు వీరాభిమానిగా కనిపించనున్నారు రామ్. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్. పి మహేశ్ బాబు దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా త్వరలో విడుదల కానుంది.

# భలే.. టూరిస్టు ఫ్యామిలీ..!



సినిమా ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ద టాపిక్‌గా మారిన చిన్న సినిమా. అనూహ్య వసూళ్లను రాబట్టి.. రికార్డులను తిరగరాసిన సినిమా. నిర్మాణ వ్యయంకంటే 1200 శాతం ఎక్కువ వసూళ్లను రాబట్టి.. పెద్ద సినిమాలకూ ఛాలెంజ్ విసిరింది. ఇటీవల బాలీవుడ్‌లో వచ్చిన సల్మాన్ 'సికందర్', అక్షయ్ 'హౌస్‌ఫుల్ 5' సినిమాలను మించి.. 'ఛావా' ప్రాజెక్టు గొప్ప సక్సెస్ నమోదు చేస్తే.. ఆ సినిమా సరసన టూరిస్ట్ ఫ్యామిలీ నిలబడింది. రూ.90కోట్లతో రూపొందిన ఛావా తక్కువ సమయంలో ఎక్కువ వసూళ్లు రాబట్టి.. 800 శాతం లాభాలతో రూ.800కోట్లకు పైగా కలెక్షన్లు సొంతం చేసుకుంది. అయితే, ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి విమర్శకుల ప్రశంసలందుకున్న 'టూరిస్ట్ ఫ్యామిలీ' లాభాల శాతంలో 'ఛావా'ను బీట్ చేసినట్టు ట్రేడ్ వర్గాల అంచనా. కేవలం రూ.7 కోట్లతో రూపొంది.. చిన్న సినిమాగా విడుదలైంది. కలెక్షన్లలో మాత్రం జోరు చూపి రూ.90 కోట్లు రాబట్టినట్టు సినీవర్గాలు చెబుతున్నాయి. అంటే నిర్మాతకు 1200 శాతం లాభాలు తెచ్చినట్టు. మేకింగ్, కథ, నటీనటుల విషయంలో రెండు సినిమాలను పోల్చలేం కానీ, నిర్మాణ వ్యయంతో పోలిస్తే మాత్రం అత్యధిక లాభాలు తెచ్చిన ఇండియన్ సినిమాగానూ ఈ కుటుంబ కథా చిత్రం రికార్డు సృష్టించింది. ఏప్రిల్ 29న విడుదలైన 'టూరిస్ట్ ఫ్యామిలీ' ప్రస్తుతం జియో హాట్‌స్టార్ వేదికగా అందుబాటులో ఉంది.

## పవన్‌ను సపోర్ట్ చేసిన నిధి



చాలాకాలం తర్వాత పవన్ కళ్యాణ్ నుంచి వస్తోన్న భారీసినిమా "హరిహర వీరమల్లు". ఇది ఎప్పుడో విడుదల కావాల్సివున్నా.. అనేక కారణాలతో ఆలస్యమైంది. ఈ ఆలస్యానికి ఉన్న అనేక కారణాల్లో పవన్ కళ్యాణ్ పాలిటిక్స్‌లో బిజీ కావడం.. డేట్స్ ఇవ్వలేకపోవడమనే వాదనా వినిపించింది. అయితే, దీనిపై హీరోయిన్ నిధి అగర్వాల్ మాత్రం పవన్‌ని వెనకేసు కొచ్చింది. వీరమల్లు ఆలస్యానికి పవన్ కారణం కాదంటోంది. ఆయన పాలిటిక్స్‌లో ఉండడం వల్లే హరిహర వీరమల్లు ఆలస్యమైందనడం సబబు కాదనీ చెబుతోంది. అభిమాన హీరోపై అభాండాలు పడకుండా నిధి సపోర్ట్ చేయడం –పవన్ ఫ్యాన్స్ తెగ సంబరపడుతున్నారు. ప్రస్తుతమైతే నిధి అగర్వాల్ వీరమల్లు ప్రమోషన్స్‌ని గట్టిగా చేస్తుంది. ఇక ఈ సినిమా జూలై 24న విడుదల కానున్న విషయం తెలిసిందే.

## ప్లీజ్.. ఫొటోలొద్దు

నటి కియారా అద్వానీ, నటుడు సిద్ధార్థ్ మల్హోత్ర పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. అయితే, దయచేసి పాప ఫొటోలు తీయొద్దంటూ నోట్ విడుదల చేశారు. "మీ అందరి ప్రేమ, శుభా కాంక్షలతో మా హృదయం ఉప్పొంగి పోతోంది. తల్లిదండ్రులుగా మేం మొదటి అడుగులు వేస్తున్నాం. ఈ సమయాన్ని పూర్తిగా ఆస్వాదించాలని కోరుకుంటు న్నాం. ఈ ప్రత్యేక సమయంలో గోప్యతను పాటించాలను కుంటున్నాం. అందుకే ఫొటోలు పంచుకోవడం లేదు. మీరు కూడా దయచేసి మా పాపను ఫొటోలు తీయొద్దు. మీ ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ఆశిస్తున్నాం" అని నోట్లో రాసుకొచ్చారు. బాలీవుడ్‌లో పలువురు సెలబ్రిటీలు తమ పిల్లల విషయంలో 'నో ఫొటోస్' పాలసీని అనుసరిస్తున్నారు. అనుష్క శర్మ– విరాట్ కోహ్లి, దీపిక –రణబీర్ వారి పిల్లలను ఫొటోలు తీయొద్దని ఇప్పటికే పలుమార్లు చెప్పారు. ఇక రామ్‌చరణ్ దంపతులు క్లీంకార పూర్తి ఫొటోను ఇప్పటికీ షేర్ చేయలేదు. ఇప్పుడీ జాబితాలో కియారా దంపతులు కూడా చేరారు.

## సాయంచేసే చేతులు మిన్న!

పా.రంజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'వెట్టువం' షూటింగ్‌లో స్టంట్ మ్యాన్ రాజు మృతి చెందడం ఇండస్ట్రీలో చర్చనీయాశ మైంది. కాని, బాలీవుడు అగ్ర కథా నాయకుడు అక్షయ్‌కుమార్ మాత్రం సబ్జెక్టును చర్చకు పెట్టకుండా, చేతలలో మానవత్వం చూపించాడు. ఇండస్ట్రీలోని 650మంది స్టంట్ మ్యాన్లకు ఇన్స్యూరెన్స్ చేయించారు. మంచి మనసుతో ఆయన చేసిన పనిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఇన్స్యూరెన్స్ పాలసీలో ఆరోగ్య, ప్రమాద బీమా రెండూ ఉన్నాయి. స్టంట్ మ్యాన్ సెట్లో, బయట ఎక్కడైనా గాయపడితే రూ.5 లక్షల వరకు బీమా పొందవచ్చు. అక్షయ్ చేసిన పనిపై బాలీవుడ్ ప్రముఖ స్టంట్ మాస్టర్ విక్రమ్‌సింగ్ స్పందించారు. 'మీకు ఎలా ధన్యవాదాలు తెలపాలో అర్థం కావట్లేదు. మీరు చేసిన పనివల్ల బాలీవుడ్‌లో దాదాపు 650నుంచి 700మంది స్టంట్‌మ్యాన్లు, యాక్షన్ సిబ్బంది బీమా పరిధిలోకి వచ్చారు' అంటూ కృతజ్ఞతలు తెలిపారు.



## ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్ టెక్నాలజీతో..

బాలీవుడ్‌లో ప్రస్తుతం అత్యంత ఖరీదైన ప్రతిష్ఠాత్మక చిత్రం "రామాయణ". రణబీర్‌కపూర్, సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో యష్, కాజల్ అగర్వాల్, సన్నీ డియోల్‌లాంటి ఇతర బిగ్ స్టార్ ప్రధాన పాత్రల్లో దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్న భారీ హంగుల చిత్రమిది. అయితే ఇంతకు ముందు బాలీవుడ్‌నుంచి వచ్చిన ఆది పురుష్ సినిమాకి అప్పట్లో మేకర్స్ ఇచ్చిన ఓ స్టేట్మెంట్ ఇప్పుడు రామాయణ విషయంలో వైరల్‌గా వినిపిస్తుంది. రామాయణలో వానరసేనకోసంప్లానెట్ ఆఫ్ ది ఏప్స్ తరహా టెక్నాలజీతో చేస్తు న్నట్టు రూమర్స్ వినిపిస్తున్నాయి. సరిగ్గా ఆదిపురుష్‌కి కూడా ఇదే మాట అప్పట్లో వినిపించింది. తాము కూడా మోషన్ క్యాప్చర్ టెక్నాలజీతోనే అవతార్ తరహాలో చేస్తున్నాం అన్నట్టుగా పలు వార్తలు వినిపించాయి. ఇలాంటి గ్రాఫిక్స్‌వల్లే ఎక్కువ బడ్జెట్ కూడా అని వినిపించింది. మరి ఇప్పుడు రామాయణకి కూడా అదే తరహా టాక్ వినిపిస్తుంది. మరి ఇందులో ఏ తరహా అవుట్ పుట్ ఉంటుందో చూడాలి. ఆదిపురుష్‌లో మాత్రం ఆ వానర సేన ఎపిసోడ్స్ నుంచే విజువల్స్ తేలిపోయాయి. మరి రామాయణకి రూ.4000 కోట్ల బడ్జెట్ అంటున్నారు కాబట్టి మరింత నాచురల్ విజువల్స్‌నే ఆశించవచ్చేమో.